తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
26 మార్చి 2026
పేజీలు : 12

# 'ఉపాధి'లో ఫోటో క్యాప్చర్ రద్దు చేయాలి

- పాత పద్దతిలోనే ఉపాధి హామీ పథకం కొనసాగించాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ధర్నా..





సంగారెడ్డి టౌన్ మార్చి 25 (జనం సాక్షి) ఉపాధి కూలీలకు పనులు ప్రారంభించే సమయంలో, పనులు ముగిసిన వెంటనే ఫోటో క్యాప్చర్ విధానం తప్పనిసరి చేయడం వల్ల కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దానిని వెంటనే రద్దు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చుక్క రాములు డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు పాత పద్దతిలోనే పనులు కొనసాగించాలని, ఫోటో క్యాప్చర్ విధానం రద్దు చేయాలని, పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన చుక్క రాములు మాట్లాడుతూ సీపీఐ(ఎం) కార్యకర్తలు గ్రామాలు పర్యటించారన్నారు. ఈ పర్యటనలో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామి పథకాన్ని పేరు మార్చి వీబీజీ రాంజీ అనే పథకాన్ని తీసుకువచ్చిందని, ఈ పథకం అమలు తీరు పాత పద్దతిలో కొనసాగించకుండా బలహీనం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నట్టుగా అర్థం అవుతుందన్నారు. మిగతా4లో

# బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం లభించేనా..?



- సంవత్సరాలు గడుస్తున్న కలగానే మిగిలిన వైనం
- రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

రేగోడు, మార్చి25 (జనంసాక్షి): ప్రభుత్వాలు మారిన, నాయకులు మారిన ఈ బ్రిడ్జి నిర్మాణం మాత్రం కలగానే మిగిలింది. బ్రిడ్జినిర్మాణానికి మోక్షం ఎప్పుడు లభిస్తుందని, కనీసం ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా రేగోడు మండల పరిధిలోని రేగోడ్ మర్పల్లి మధ్యన బ్రిడ్జి నిర్మాణానికి నిధులు గతంలోనే బ్రిడ్జి మంజూరై సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోలేదు.అధికారుల అలసత్వమో నాయకుల నిర్లక్ష్యమో, ఏమోగానీ పనులు మాత్రం ప్రారంభం కాలేదు. నిత్యం రద్దీగా ఉండే ఆ దారి గుండా వెళ్లే వాహన దారులు మాత్రం రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ప్రమాదాలు చోటు చేసుకున్న సంఘటనలు కూడా ఉన్నాయని పలువురు వాపోతున్నారు. కావున బ్రిడ్జి నిర్మాణం చేపడితే ఆ దారి గుండా వెళ్లడానికి సులభంగా ఉంటుందని కోరుతున్నారు ఇప్పటికైనా మంత్రి స్పందించి బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించి పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని వాహనదారులు మండల ప్రజలు కోరుతున్నారు.

# సంగారెడ్డి మున్సిపల్ బడ్జెట్ రూ.60.75 కోట్లు




సంగారెడ్డి టౌన్ మార్చి 25 (జనం సాక్షి) సంగారెడ్డి మున్సిపల్ 2026 ,27 ఆర్థిక సం వత్సర బడ్జెట్ సమావేశం సంగారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ కూన వనిత సంతోష్ 26, 27 ఆర్థిక బడ్జెట్ సమావేశం బుధవారం సంగారెడ్డి మున్సి పల్ కార్యాలయంలో నిర్వహించారు అంచనా ప్రకారం బడ్జెట్ సవరించి సమావేశాన్ని నిర్వహించారు. కౌన్సిల్ సభ్యులు 2026-2027 , 60.75 కోట్ల ఆర్థిక సంవత్సరం సంబంధించిన వార్షిక బడ్జెట్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.

**బడ్జెట్ ముఖ్యంశాలు :** 2026-2027 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన సంగారెడ్డి పురపాలక సంఘం మొత్తం బడ్జెట్ 60.75 కోట్లు మిగతా3లో



# చౌక ధరల దుకాణాలు ఆకస్మిక తనిఖీ

**- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్**

కౌడిపల్లి మార్చ్ 25 (జనంసాక్షి) బుధవారం కౌడిపల్లి మండలం కొట్టాల, వెల్మకన్య గ్రామాల్లో చౌక ధరల దుకాణాలు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టాక్ పరిశీలించి లబ్ధిదారులతో సంభాషించారు. చౌక ధరల దుకాణాలు సమర్థవంతంగా పనిచేయాలని లబ్ధిదారులు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ జరగాలని ఆదేశించారు. లబ్ధిదారులు లేవనెత్తిన ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు మిగతా3లో

# మత్తుపదార్థాలపై సమాచారం ఇస్తే రూ.10 వేల బహుమతి : కలెక్టర్



గద్వాల ప్రతినిధి మార్చి 25 (జనం సాక్షి) జిల్లాలో మత్తుపదార్థాల వినియోగాన్ని నిర్మూలించేందుకు సంబంధించి శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మత్తు పదార్థాల నివారణ పై నిర్వహించే నార్కోటిక్స్ మీటింగ్‌లో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. విద్యా సంస్థలు, గ్రామీణ ప్రాంతాల్లోనూ డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల నివారణపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్స్, అంగన్వాడి కేంద్రాల్లో, మహిళా సంఘాల సమావేశాల్లో కూడా డ్రగ్స్ వలన కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కలిగేలా వివరించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు సరఫరా అవుతున్నట్లు సమాచారం ఇచ్చే పౌరులకు మిగతా3లో



## పోరు దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

గద్వాల టౌన్ మార్చి 25 జనంసాక్షి

జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ బాసు హనుమంతు నాయుడు జిల్లా నాయకులతో కలిసి పోరు దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల మార్చి 30వ తేదీ సోమవారం పాత బస్టాండ్, వైఎస్ఆర్ చౌక్ వద్ద బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో పోరు దీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. నిరుద్యోగులు,విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ఉద్యమం కొనసాగుతుందని వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకటరాములు,మాజీ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్. కేశవ్,దరూర్ మాజీ జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర్ రెడ్డి,కేటీ దొడ్డి మాజీ ఎంపీపీ చక్రధర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 27న శ్రీ సీతారామచంద్ర మూర్తుల కళ్యాణం

మాగనూర్ (జనం సాక్షి): మాగనూరు మండలం నేరడగం గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో ఈ నెల 27 న ఉదయం 10.30 గంటల నుండి 12.05 గంటల వరకు శ్రీరామ నవమి ని పురస్కరించుకుని నేరడగం గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవాలయం దగ్గర శ్రీ సీతారామచంద్రమూర్తుల కల్యాణం శ్రీ శ్రీ పంచమ సిద్దలింగ మహా స్వాముల వారి దివ్య సానిధ్యశీలో అంగరంగ వైభవంగా జరుగును.అదేవిధంగా నేరడగం గ్రామంలో నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచు ఉపసర్పంచ్ వారు సభ్యుల సుపరిపాలన పాలకమండలి సభ్యులకు సన్మానోత్సవశీ జరుగుతుందన్నారు. ఇట్టి దైవ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, శ్రీ రామ భక్తులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరించగలరని సీతారామచంద్రమూర్తుల కళ్యాణంకు ఆహ్వానించిన వారు నారాయణ స్వాతి బిద్రి వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## మేఘన్న అభయస్తం ద్వారా ఆర్థికసాయం



రేవల్లి, మార్చి 26 (జనంసాక్షి) : ఏదుల మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన తుర్కదిన్నె చిన్నయ్య (60), ఆరోగ్యం బాగాలేక చనిపోయారు. ఇట్టి విషయాన్ని గ్రామ సర్పంచ్ గ్రామ సర్పంచ్ సంతోషమ్మ కాంగ్రెస్ నాయకులు సుభేందర్ రెడ్డికి తెలియజేశారు. ఆయన ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి అభయస్తం ద్వారా చనిపోయిన చిన్నయ్య కుటుంబానికి 5000/- ఆర్థిక సహాయం చేశారు. గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్తుపదార్థాలపై సమాచారం ఇస్తే రూ.10 వేల బహుమతి : కలెక్టర్

రూ.10 వేల నగదు బహుమతి ఇస్తామని ప్రకటించాలన్నారు. అటవీ శాఖ అధికారులు కూడా ఎవరైనా, ఎక్కడైనా గంజాయి మొక్కలు పెంచుతుంటే నిఘా ఉంచి నిర్మూలించాలన్నారు. ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ నివారణపై పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీఈవో విజయలక్ష్మి , డిడబ్ల్యుఓ సునంద, ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, ఎక్సైజ్ అధికారి సైదిరెడ్డి, డ్రగ్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్, అటవీ, రెవెన్యూ, వైద్య, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వదంతులు నమ్మవద్దు



నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 25(జనం సాక్షి): జిల్లాలో అందరికీ సరిపడ గ్యాస్,డీజిల్,పెట్రోల్ నిలువలు ఉన్నాయని వదంతులు నమ్మవద్దు అని పౌర సరఫరాల శాఖ అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లాలో 44 పెట్రోల్ మరియు డీజిల్ బంక్ లు ఉన్నాయనీ తెలిపారు. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికా రులు బుధవారం పెట్రోల్ ,డీజిల్ బంక్ లను పరిశీలించి న అనంతర దాదాపు 75 శాతం బంక్ లయందు పెట్రోల్ ,డీజిల్ నిల్వలు సరిపడినంతగా ఉన్నాయనీ తెలిపారు.. మిగతా 25శాతం పెట్రోల్ బంక్ యజమానులు డీడీలను ఆయిల్ కంపెనీ లకు చెల్లించి ఉన్నారనీ స్పష్టం చేశారు.ఆయిల్ టంకర్స్ ఈరోజు రాత్రిలోగా బంక్ లకు చేరుతుందని పెట్రోల్ బంక్ యజమానులు పౌర సరఫరాల శాఖ అధికా రులకు తెలియజేశారు. జిల్లా లో ఉన్న వినియోగదారులకు పెట్రోల్ డీజిల్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా చూసేలా అధికా రులు నిరంతరం పర్యవేక్షణ జరుపుతున్నారని అన్నారు.ప్రస్తుతం జిల్లాలో 8 ఎల్పిజి ఏజెన్సీస్ ఉన్నాయని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు అన్నీ ఎల్పిజి ఏజెన్సీలను తనికి చేయడం జరిగినదన్నారు.అన్నీ ఏజె న్సీలలో సిలిండర్లు అందుబా టులో ఉన్నాయనీ తెలిపారు. అంతే గాకుండా జిల్లా యంత్రాంగం గ్యాస్ వినియోగదారులకు ఇబ్బంది జరుగకుండా తీసుకోవాల్సిన అన్ని చర్యలకు ఉపక్రమించి నట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి తెలిపారు.వదంతులు సృష్టించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు.

## సెట్విన్ కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి సతీమణి వాకిటి లలిత



మక్తల్, మార్చి 25 (జనంసాక్షి)

తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక డెయిరీ క్రీడా మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతో తన సొంత నిధుల నుంచి మక్తల్ నియోజకవర్గం లో పూర్తి ఉచితంగా సెట్విన్ వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం ను ఏర్పాటు చేయగా కంప్యూటర్ టైలరింగ్ మగ్గం వర్క్ బ్యూటీషియన్ కోర్సులలో 240 మంది విద్యార్థులకు ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత సూచించారు. బుధవారం మక్తల్ పట్టణంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న సెట్విన్ కేంద్రంను వాకిటి లలిత సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆమెకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం కంప్యూటర్, టైలరింగ్, జర్దోసి మగ్గం వర్క్, బ్యూటీషియన్ కోర్సులలో ఉచితంగా శిక్షణ పొందుతున్న 240 మంది విద్యార్థులను స్వయంగా కలుసుకొని అందుతున్న శిక్షణ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి ఉచిత నోట్ బుక్స్ అందజేశారు.ఈ సందర్భంగా వాకిటి లలిత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుంచి మహిళలు స్వయం ఉపాధి పొందేందుకుగాను వివిధ విభాగాల్లో మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో ఉచిత శిక్షణను అందిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మూడు నెలల పాటు శిక్షణ అందించి హైదరాబాద్ సెట్విన్ కేంద్రం చే పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ సర్టిఫికెట్ అందిస్తామని, దీంతో పాటు ఉపాధి పొందేందుకు బ్యాంకు రుణాలు సైతం అందిస్తుం దని భరోసా ఇచ్చారు. విద్యార్థులు ఆయా రంగాల్లో రాణించి, స్వయం ఉపాధి పొందాలని ఆకాంక్షించారు. ఉమ్మడి పాలమూరు జిల్లా సెట్విన్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ విజయ్ కుమార్, మక్తల్ సెట్విన్ ట్రైయినర్లు తిమ్మన్న, వీరమ్మ, స్వప్న, ఫర్హానా, సిబ్బంది ప్రవీణ్, లక్ష్మీ, స్థానిక వార్డు కౌన్సిలర్ కలాల్ శ్రీ విద్య నిరంజన్ గౌడ్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్వాలి రవి కుమార్, మార్కెట్ డైరెక్టర్ శాలంబిన్ ఉమర్, నాయకులు నాగరాజు, పూజ శివ, ఓబులేష్ ,కల్లూరి గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు




మాగనూర్ (జనం సాక్షి): మాగనూరు మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నయుం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహ లను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు - విద్యార్థి లోకం గర్జిస్తోంది అదేవిధంగా ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నయుం, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహ, వారు మాట్లాడుతూ అసెంబ్లీసమావేశాలలో విద్య రంగానికి పూర్తి స్థాయిలో నిధులు కేటాయించాకుండ తక్షణమే విద్య రంగంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కారం చేయాలి అన్నారు. ఎస్ఎఫ్ఐ ఛలో అసంబ్లీ ముటడి ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా పోలీస్లు ముందస్తుగా తెల్లవర్ జమున 6.00 గంటల సమయంలో అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. అరెస్టు చేయడం ద్వారా విద్యార్థుల గొంతు నొక్కలేరు అన్నారు. పోలీసుల లాఠీలు, జైలు గోడలు విద్యార్థి గర్జనను ఆపలేవు. సమస్యలు పరిష్కరించే వరకు మా పోరాటం ఆగదు ఉన్నారు .ప్రభుత్వానికి మా హెచ్చరిక అరెస్టులు ఆపి, విద్యార్థుల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి. లేదంటే ఈ ఉద్యమం ప్రతి గడపకూ చేరుతుంది ఉన్నారు. నాయకులు అంబ్రేష్, రమేష్, లను అరెస్ట్ చేయడం జరిగింది.

## గురుకుల ఫలితాలలో విద్యార్థుల ప్రతిభ

### ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయ బృందం



మాగనూర్ (జనం సాక్షి):- మాగనూరు మండలం కొత్తపల్లి గ్రామంలో బుధవారం రోజు వెలువడిన తెలంగాణ గురుకుల ఫలితాలలో ఎంపీ యూపీఎస్ కొత్తపల్లికి చెందిన ముగ్గురు విద్యార్థులు స్వప్న,మనిషా, దీక్షిత,సెలెక్ట్ అయ్యారు, సెలెక్ట్ అయిన వారిని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.

అదేవిధంగా గురుకుల సీట్లు సంపాదించిన విద్యార్థులకు గ్రామ ఉప సర్పంచ్ శంకర్ రెడ్డి వారు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున నగదు ప్రోత్సాహకం బహుమతిగా అందజేశారు. కావున వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, గ్రామ సర్పంచ్ మహాదేవమ్మ, ఉప సర్పంచ్ శంకర్ రెడ్డి, విద్య కమిటీ చైర్మన్ రాధిక, పంచాయతీ సెక్రటరీ నరసింహారెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరాడంబరంగా పుర చైర్ పర్సన్ బాధ్యతలు

**- అందరి సహకారంతో అభివృద్ధి చేస్తా : కొండా శ్వేత**

**- పాల్గొన్న ప్రముఖులు...ఘన సన్మానం**



నారాయణపేట మార్చి 25(జనం సాక్షి): నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ బుధవారం నిరాడంబరంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఉదయం తన ఛాంబర్‌లో పేద పండితులనే పూజలు, యజ్ఞం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాల యంలో వెలసిన అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తరువాత పండితుల దీవెనలతో చైర్ పర్సన్ సీటులో ఆసీనులయ్యారు. మున్సిపల్ కమిషనర్ నర్సయ్య రిజిస్టర్ ఇవ్వగా కొండా శ్వేత సత్యయాదవ్ సంతకం చేసి బాధ్యత లు స్వీకరించారు. ఈ సంద ర్భంగా కమిషనర్ నర్సయ్య మున్సిపల్ సిబ్బంది చైర్ పర్సన్ కొండా శ్వేత సత్య యాదవ్, వైవస్ చైర్ పర్సన్ మంజుల జి ఆర్ రెడ్డిలను గజమాలతో శాలువాలతో పూల బోకెలతో ఘనంగా సన్మానించారు. అలాగే వివిధ పార్టీల నాయకులు, అభిమానులు శాలువాలతో పెద్ద ఎత్తున సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ఎంపీ డికే అరుణ, ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, వివిధ పార్టీల నాయ కులు, మున్సిపల్ కౌన్సిలర్ల అందరి సహకారంతో కృషి చేస్తానని అన్నారు. అందరూ సహకరించాలని కోరారు. అనంతరం మున్సిపల్ కౌన్సిలర్లను అందరినీ చైర్ పర్సన్ శాలువాలతో సన్మానించి ప్రమాణ స్వీకారం చేసిన ఫోటోతో కూడిన మెమెంటోలను బహుకరించారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రతంగ్ పాండు రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు కే.శివకుమార్ రెడ్డి, బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.





## సీనియర్ ఫార్మసీ అధికారి భాస్కర్ రావుకు సన్మానం

సంగారెడ్డి, మార్చు 25 (జనం సాక్షి) సంగారెడ్డి జిల్లా కంది పదవికి ఆరోగ్య కేంద్రంలో ఫార్మసీ అధికారిగా విధులు నిర్వహించి సీనియర్ ఫార్మసీ అధికారిగా పదోన్నతి పొంది బదిలీపై హైదరాబాదులోని ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి బదిలీపై వెళ్లిన ఈర్న భాస్కర్ రావు కు కంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని స్టాఫ్ శాలువ పూలమాలతో ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా ఈర్న భాస్కర్ రావు మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగంలో బదిలీలు తప్పనిసరిగా ఉంటాయని పదవి కాలంలో తాము చేసిన సేవలను గుర్తించుకుంటారని తెలిపారు. కంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ మొత్తం స్నేహపూర్వకంగా ఉండేవారమని గుర్తు చేశారు. కార్యక్రమంలో పంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టాఫ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ధర్మానికి ప్రతీక శ్రీరాముడు

- **హిందూ ధర్మసంప్రదాయంలో శ్రీ రామ నవమికి ఎంతో ప్రాధాన్యత**
- **27న శ్రీరామ నవమి వేడుకలు**
- **చిన్న చెల్మెడ గ్రామంలో శ్రీరామనవమికి ఏర్పాట్లు పూర్తి**
- **హాజరు కానున్న శ్రీశ్రీశ్రీ వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్**



సంగారెడ్డి, మార్చి 25 (జనం సాక్షి) యుగాలు మారినా, తరాలు గడిచినా, రామ అనే రెండక్షరాల మహామంత్రం భారతీయుల గుండెల్లో, మనసుల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది. రామ... ఇది రెండు అక్షరాల పేరు కాదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల గుండెచప్పుడు. హిందూ ధర్మంలో శ్రీరామనవమికి ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉంది. శ్రీరామనవమి సందర్భంగా దేశ వ్యాప్తంగా పల్లెల నుంచి నగరాల వరకు సీతారాముల కళ్యాణోత్సవాలతో పండగ వాతావరణం నెలకొంటుంది. సీతారాముల కళ్యాణాన్ని ఎంతో వైభవోపేతంగా నిర్వహిస్తారు. శ్రీరామనవమి రోజు కొన్ని పనులు చేయడం వల్ల కోరిన కోరికలు తీరడంతోపాటు శుభ ఫలితాలు వస్తాయని శ్రీరామనవమి పర్వదినం పెళ్లికాని యువతీ యువకులకు ఆశలు చిగురింపజేసే ఒక అద్భుత పరిష్కారాన్ని అందిస్తుందని, జ్యోతిష్య శాస్త్రం ప్రకారం, కొందరి జాతకాలలో కుజ దోషం, శుక్ర దోషం, కాలసర్ప దోషం వంటివి వివాహాలు ఆలస్యం కావడానికి కారణం కావచ్చు. అయితే, ఈ దోషాలను తొలగించే శక్తి దైవానికే ఉంది, ఆ దైవం సాక్షాత్ శ్రీరామచంద్రమూర్తి.

శ్రీరాములవారి కళ్యాణం అనంతరం తలంబ్రాలను శిరస్సుపై ధరించడం ద్వారా వివాహయోగం సిద్ధిస్తుందని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి.

**శ్రీమహావిష్ణువే ధర్మాన్ని స్థాపించడం కోసం శ్రీరాముడి అవతారం...**

ప్రపంచానికి ధర్మమంటే ఏంటో చాటిచెప్పిన శ్రీరాముడి జన్మదినమే శ్రీరామనవమి. స్వయంగా శ్రీమహావిష్ణువే త్రేతాయుగంలో ధర్మాన్ని స్థాపించడం కోసం శ్రీరాముడిగా అవతరించారని పురాణాలు చెబుతున్నాయి. చైత్రమాస శుక్లపక్ష నవమి రోజునే శ్రీరామ జననం జరిగినట్లు ఇతిహాస ఆధారాలు సూచిస్తున్నాయి. శ్రీరాముడు జన్మించిన ఆ రోజునే ప్రతి సంవత్సరం శ్రీరామనవమి పండుగను ఎంతో ఘనంగా, భక్తిశ్రద్ధలతో అందరూ ఆచరిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఆయా పట్టణాలలో శ్రీరామ నవమి ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.



**శ్రీరామనవమి తేదీలపై గందరగోళం**

ఈ సంవత్సరం కొన్ని క్యాలెండర్లలో శ్రీరామనవమిని 26వ తేదీగా పేర్కొన్నారు. మరికొన్ని క్యాలెండర్లలో మాత్రం 27వ తేదీన శ్రీరామనవమిగా పేర్కొన్నారు. దీంతో శ్రీరామనవమి ఎప్పుడు జరుపుకోవాలి అనే విషయంలో అయోమయం ఏర్పడింది. భద్రాచలంలో స్వామివారి కల్యాణ తేదీని మార్చి 27గా నిర్ణయించడంతో ఈ గందరగోళం మరింత పెరిగింది. నిజానికి శ్రీరామనవమి నవమి తిథి కొన్ని పంచాంగాల ప్రకారం మార్చి 26వ తేదీన మధ్యాహ్నం 2 గంటల 18 నిమిషాలకు ప్రారంభమవుతుంది. అయితే నవమి తిథి మరుసటి రోజు మార్చి 27వ తేదీన మధ్యాహ్నం 12 గంటల 36 నిమిషాలకు ముగుస్తుంది. మరోవైపు కొన్ని పంచాంగాల్లో మార్చి 26వ తేదీ ఉదయం 11 గంటల 48 నిమిషాలకు నవమి గడియలు ప్రారంభమై, మార్చి 27వ తేదీ ఉదయం 10 గంటల 06 నిమిషాలకు ముగుస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక తెలుగు రాష్ట్రాల్లో కొంతమంది పండితులు మార్చి 27వ తేదీ ఉదయం 11 గంటల 06 నిమిషాల నుంచి మధ్యాహ్నం 1 గంట 31 నిమిషాల వరకు నవమి పూజ చేసుకోవడానికి అత్యుత్తమ సమయంగా సూచిస్తున్నారు. ఇదే సమయంలో భద్రాచలంలో కల్యాణ మహోత్సవాన్ని కూడా జరుపుతారు. కాబట్టి భద్రాచలం సంప్రదాయం ప్రకారం ఆచరించే వారు మార్చి 27వ తేదీన శ్రీరామనవమిని జరుపుకోవచ్చని చెబుతున్నారు.

**శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు...**

**- కార్యనిర్వాహకులు రుద్ర కృష్ణ.**

సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని చిన్న చెల్మెడ గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో శ్రీరామనవమి వేడుకలు వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు కార్యనిర్వాకులు రుద్రా కృష్ణ పేర్కొన్నారు. సీతారాముల కళ్యాణ మహోత్సవం, శ్రీ సీతారాములవారి శోభాయాత్ర బద్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ 108 గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సీతారామ కళ్యాణ మహోత్సవానికి హాజరవుతున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలే కాకుండా కళ్యాణ మహోత్సవాన్ని కన్నులార తిలకించి తరించడానికి మండలంలోని వివిధ గ్రామాల భక్తులు, ప్రజలు హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాలు స్థానిక సర్పంచ్ రుద్ర గాయత్రి, ఉపసర్పంచ్, జీవన్ ముక్త భజన గ్రామ పెద్దలతో కలిసి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతే చర్యలు

– కొల్చారం ఎస్ఐ మొహమ్మద్ మోహినుద్దీన్





కొల్చారం, మార్చ్ 25 (జనం సాక్షి): నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు రోడ్డుపై తిరుగుతే కఠి న చర్యలు తప్పవని కొల్చారం ఎస్ఐ మ హమ్మద్ మోహినొద్దిన్ తెలిపారు. వాహనాలు ఉన్న ప్రతి ఒక్కరు వాహనాలకు సక్రమంగా నెంబర్ ప్లేట్లు ఉండే విధంగా చూసుకోవాలి వాహనాలు రిజిస్ట్రేషన్ లేకుండా రోడ్లపై వాహనాలు నడపరా దన్నారు. వాహన దారులు వాహనానికి సంబంధించిన పత్రాలు తమ దగ్గర ఉంచుకోవాలని అధిక లోడుతో అతివేగంగా వాహనాలు నడపరాదని ఎస్ఐ తెలిపారు.

## సంగారెడ్డి మున్సిపల్ బడ్జెట్ రూ.60.75 కోట్లు

**ఆదాయం వివరాలు :** రెవెన్యూ ఆదాయం : రూ.30. 76 కోట్లు దీనిలో పన్నులు ద్వారా -17.43కోట్లు అసైన్డ్ రెవిన్యూ -1.89 కోట్లు రెంటల్ ఆదాయం -4.24 కోట్లు, శానిటేషన్ విభాగం -92.99 లక్షలు టౌన్ ప్లానింగ్ విభాగం నుండి ఆదాయం -3.76 కోట్లు ఇంజనీరింగ్ విభాగం -2.49 కోట్లు డిపాజిట్, అడ్వాన్స్ ల ద్వారా -- 35.00 లక్షలు ఆదాయము అంచనా మూలదన ఆదాయం- 29.64 కోట్లు ఆదాయము సమకూరుతుంది అని అంచనా. వ్యయం వివరాలు రెవెన్యూ వ్యయం :30.75 కోట్లు దీనిలో సిబ్బంది వేతనం ల కోసం :10.92 కోట్లు సానిటేషన్ నిర్వహణ: 3.00 కోట్లు ఇంజనీరింగ్ మరియు వాటర్ సప్లై నిర్వహణ కోసం :3.54 కోట్లు ఇతర అడ్మినిస్ట్రేషన్ వ్యయం :3.48 కోట్లు పవర్ బిల్స్ : 2.67 కోట్లు గ్రీన్ బడ్జెట్ 3.07 కోట్లు 1/3 తీం మిగులు బడ్జెట్ వ్యయం : 1.30 కోట్లు ప్రజా సౌకర్యాలు కోసం -45 లక్షలు మూలదన వ్యయం : 29.64 కోట్లు ప్రారంభ నిల్వ- రూ.23.28 లక్షలుగా మిగులు – 23.87 లక్షలుగా ప్రతిపాదించారు. వైస్ చైర్మన్ షేక్ షఫీ అహ్మద్, మున్సిపల్ కమి షనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చౌక ధరల దుకాణాలు ఆకస్మిక తనిఖీ

సూచించారు. చౌక దుకాణాల పనితీరును పర్యవేక్షించడం, పిడిఎస్ ప్రయోజనాలు పారదర్శకంగా, సమర్థవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి నిత్యానంద్, డిఎం సివిల్ సప్లై జగదీష్, ఎంపీడీవో శ్రీనివాస్, తాసిల్దార్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





## ఔషధ మొక్కలపై.. విద్యార్థులకు అవగాహన

నిజాంపేట: మార్చి 25, జనం సాక్షి : ఔషధ మొక్కలపై పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు గణేష్ అవగాహన కల్పించారు. నిజాంపేట మండలం నంద గోకుల్ గ్రామంలో బుధవారం విద్యార్థులకు నర్సరీలో ఉన్నటువంటి మొక్కలపై అవగాహన కల్పించారు. ఔషధ మొక్కల వల్ల కలిగే లాభాలు, ప్రయోజనాలు తెలియజేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ మంగలి అమర్, విద్యార్థులు ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి



బిజినేపల్లి, జనం సాక్షి (మార్చ్ 25) : రిటైర్డ్‌ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని బుధవారం తాసిల్దార్ మునిరుద్దీన్ కు రిటైర్డ్ ఉద్యోగులువినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు మల్లయ్య గౌడ్ మాట్లాడుతూపి ఆర్ సి అమలు, పాత పెన్షన్ పద్ధతిని పునఃరుద్ధరించాలని అదేవిధంగా సివిల్ సర్వీసెస్ పెన్షన్ రూల్ యాక్టును ఇంప్లిమెంటేషన్చేయాలని వినతిలో కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎస్ఎన్ మూర్తి,ట్రెజర్ కిషన్,చిన్న రాములు, బాలయ్య, గోపాలకృష్ణ ఉన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేయూత

వెల్దండ మార్చి 25 (జనంసాక్షి) : ఆమనగల్లు మున్సిపల్ పరిధిలోని 5వ నవచైతన్య కాలనీకి చెందిన ఈర్లపల్లి యాదమ్మ ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉప్పల వెంకటేష్ చేయూతనందించారు. బుధవారం ఆ వార్డు కౌన్సిలర్, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము స్లాబ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ 5వ వార్డులోని పేదలను ఆదుకోవడమే లక్ష్యమని గూడు లేని నిరుపేదలకు చెందిన ఇండ్ల నిర్మాణానికి తన సహకారం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వస్పుల సాయిలు, జంతుక కిరణ్, మాజీ ఎంపీటీసీ చలిచీమల యాదమ్మ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మల్లేష్, శ్రీను నాయక్, ఆనంద్ తదితరులు ఉన్నారు.

## ప్రిన్సిపాల్‌గా శ్రీలత రెడ్డి బాధ్యతలు

మల్దకల్ మార్చి 25 (జనంసాక్షి)



మండల కేంద్రంలోనిప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నూతన ప్రిన్సిపాల్ గా శ్రీలత రెడ్డిపదవి బాధ్యతలు చేపట్టారు. ఆమె గతంలో హైదరాబాదులోని ఎంఎఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీ జూనియర్ లెక్చరర్‌గా ఉంటూ ఇటీవల పదోన్నతి పొంది మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్ గా రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మల్దకల్ జూనియర్ కళాశా లకు రావడం సంతోషంగా ఉందని తిమ్మప్ప స్వామి దీవెనలతో,ప్రభుత్వ సహకారం అందించాలని కోరారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా కళాశాల అభివృద్ధి కొరకు సహకారం అందించాలని కోరారు. నూత నంగా పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శిం చుకుని ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ చైర్మన్ ప్రహ్లాద రావు, శేషవస్త్రంతో సత్కరించారు.వారికి కళాశాల పూర్వపు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కృష్ణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హృదయ రాజు, అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# 'ఉపాధి'లో ఫోటో క్యాప్చర్ రద్దు చేయాలి




పనులు చేసిన వారికి ఎనిమిది వారాలు అయ్యింది వారికి ఇప్పటి వరకు వేతనాలు ఇవ్వడం లేదని, వేతనాలు రాకుంటే ప్రజలు ఎలా బతుకుతారో ప్రభు త్వం ఆలోచించాలన్నారు. రెండో విషయం ఈవాళ ఫోటో క్యాప్చరింగ్ పద్ధతి పెట్టారని, కూలీల ఫోటోలు తీసి దానిని వారి వెబ్ సైట్ లో పెట్టుకోవడానికి చేస్తున్న ప్రయత్న మన్నారు. ఫోటోల వల్ల కూలీలకు చాలా ఇబ్బంది అవుతుందని, ఆ కెమెరాలో ఫోటోలు సరిగా రాక చాలా లేటవుతున్న పరిస్థితి ఉందన్నారు. రెండు, మూడు గంటలు పని చేస్తే ఈ అటెండెన్స్ కోసం ఇంకో మూడు నాలుగు గంటలు ఉండాల్సి వస్తుందన్నారు. దీనిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో టెంట్లు, మంచినీరు, ప్రమాదం జరిగితే వసతులు లేవు, గతంలో ఉన్న సౌకర్యాలను తొలగించారన్నారు. జాబ్ కార్డులు కావాలంటే అదో పెద్ద ప్రహసనంగా మారిందని ఆరోపించారు.

ఇప్పటి దాకా కేంద్రం 90శాతం నిధులు ఇవ్వాలి..కానీ కొత్త చట్టం ప్రకారం 60శాతం కేంద్రం ఇస్తే 40 శాతం రాష్ట్రం ఇవ్వాలని చెబుతుందని, రాష్ట్ర ప్రభుత్వం మా దగ్గర డబ్బులు లేవని చెప్పే పరిస్థితి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే దీనిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

వెంటనే అర్హులైన పేదలందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలి..

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.జయరాజు

జిల్లాలో అర్హులైన పేదలందరికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.జయరాజ్ డిమాండ్ చేశారు. పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుంటే ప్రభుత్వ భూములను గుర్తించి అందులో గుడిసెలు వేసి ఆక్రమిస్తామని హెచ్చరించారు. జిల్లాలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని పేదలు చాలా మంది ఉన్నారని వారందరికి వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇవ్వకుంటే సీపీఐ(ఎం) ఆద్వర్యంలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి గుడిసెలు వేసేందుకు ప్రజలు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరం మల్లేశం, కె.రాజయ్య, అతిమేల మానిక్, జి.సాయిలు, ఎం.నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు వి.ప్రవీన్ కుమార్, ఎం.యాదగిరి, నాగేశ్వర్ రావు, కృష్ణ, నాయకులు రాజయ్య, రమేష్ గౌడ్, మహేష్, ఖయ్యూం, వివిధ గ్రామాల నుండి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు నిలయాలు శ్రీ సరస్వతి శిశు మందిరాలు..

**విభాగ్ షైక్షనిక్ ప్రముఖ వెంకట్రామిరెడ్డి**






పెద్ద శంకరంపేట మార్చి 25 (జనం సాక్షి) దేశభక్తి సంస్కృతి సాంప్రదాయాలతో కూడిన విద్యను శ్రీ సరస్వతి శిశు మందిరాలు అందిస్తున్నాయని సరస్వతి విద్యాపీఠం విభాగ్ షై క్షనిక్ ప్రముఖ వెంకట్రామిరెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం పెద్ద శంకరంపేట లోని శ్రీ సరస్వతి శిశు మందిర్లో నిర్వహించిన 45వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలల్లో సంస్కారంతోపాటు జాతీయ వాద విద్యను అందిం చడం జరుగుతుందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు పంచ పరివర్తన కార్యక్రమంలో భాగంగా కుటుంబం పర్యావరణం స్వదేశీ పౌర విధులు సామాజిక సమరసత అంశాలను పాటించాలన్నారు. అనంతరం పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ శిశు మందిరాలు సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలని అన్నారు. అనంతరం పలు పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రబంధ గారిని సభ్యులు జంగం రాఘవులు, క్రాంతి లాల్, పున్నయ్య బుగుడాల సాయిలు గాండ్ల సర్వేశ్వర్, ప్రకాశం ప్రధాన ఆచార్యులు లక్ష్మీనారాయణ, జైహింద్ రెడ్డి శ్రీనివాస్ ఆచార్య బృందం పోషకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా సలేశ్వరం లింగమయ్య జాతర

**ఏప్రిల్ 1 నుంచి 3 వరకు నిర్వహణ**

**జాతర ఏర్పాట్లపై కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశం**

**ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జీ పాటిల్**

నాగర్ కర్నూల్, మార్చి 25 (జనంసాక్షి) : నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్ల ఫారెస్ట్‌లో ఉన్న సలేశ్వరా లింగమయ్య జాతరకు సంబంధించి భారీగా భక్తులు వచ్చే అవకాశం - పకడ్బందీ ఏర్పాట్లకు ఆదేశాలు, ఫరాహాబాద్ మార్గం ద్వారా మాత్రమే భక్తులకు అనుమతి రాత్రి భక్తుల కోసం సోలార్ లైట్ల ఏర్పాటు చేయాలి. అటవీ శాఖతో కలిసి పోలీస్ శాఖ కట్టుదిట్టమైన బందోబస్తు నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు పలు చోట్ల ప్రథమ చికిత్స కేంద్రాలు, 24 గంటల అంబులెన్స్ సేవలు, కింద గుండం వద్ద వైద్య సిబ్బంది ప్రత్యేకంగా సిద్ధంగా ఉండాలి. వేసవి దృష్ట్యా తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి, వాహనాల రద్దీ నియంత్రణకు ట్రాఫిక్ ప్లాన్ అమలు చేస్తున్నారు. పోలీస్-ఫారెస్ట్ శాఖల సమన్వయంతో వాహనాల అనుమతి ఇస్తారు. అన్నదాన కార్యక్రమాల్లో ప్లాస్టిక్ వినియోగం నిషేధం, రెండు రోజుల్లో క్షేత్రస్థాయి పర్యటనకు కలెక్టర్ సిద్ధం గర్భిణీలు, వృద్ధులు, శ్వాస సమస్యలున్నవారు జాతరకు రాకూడదు భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల సమన్వయం అవసరం. చెంచు సంఘాల నాయకులు, స్థానికులు సహకరించాలని ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ సూచించారు.



# ప్రత్యేక వైద్య శిబిరం విజయవంతం



బిజినేపల్లి, మార్చ్ 25 (జనం సాక్షి) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం మండలం లోని పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైనట్లు పాలెం వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక తెలియజేశారు. ఇట్టి క్యాంపుకు కంటి వైద్య నిపుణులు పంటి వైద్య నిపుణులు జనరల్ మెడిసిన్ చిన్నపిల్లల వైద్య నిపుణులు, ఆర్థోపెడిక్ తో పాటు స్త్రీ వైద్య నిపుణులు పాల్గొని 389 మంది రోగులను పరీక్షించడం జరిగిందని తెలియజేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆరు రకాలైన స్పెషలిస్ట్ వైద్యులచే క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ బోనాసి రామకృష్ణ,ఉప సర్పంచ్ గోవింద్, డాక్టర్ సత్యలక్ష్మి ,డాక్టర్ సాయిరాం గౌడ్, డాక్టర్ నారాయణ ,డాక్టర్ ప్రియా డిపిఎమ్ఓ వెంకటయ్య, పీహెచ్ఎన్ జక్లిన్ హెడ్నర్స్ ఎలిషా దాయి ,ఆరోగ్య విస్తరణ అధికారి బాదం రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుండి శంభుని కుంటను కాపాడాలి

**– హైడ్రా కమిషనర్‌కు వినతి పత్రం ఇచ్చిన సిపిఎం నాయకులు నరసింహారెడ్డి**



అమీన్పూర్, మార్చి 25 (జనం సాక్షి)

బీరంగూడ డివిజన్ పరిధిలో ఉన్న శంభునికుంటను కబ్జాదారుల నుండి కాపాడి ప్రజలందరికీ ఉపయోగపడేలా సుందరీకరణ చేయాలని సిపిఎం నాయకుడు నాయిని నరసింహారెడ్డి హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సిపిఎం ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాల నుండి చెరువులను, కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాపాడాలని అనేక సందర్భాలలో రెవెన్యూ అధికారులకు, మున్సిపల్ అధికారులకు, ఇరిగేషన్ అధికారులకు, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. కుంట చుట్టుపక్కల ఉన్నటువంటి వివిధ కాలనీ వాసుల సంతకాల సేకరణతో కలెక్టర్ కు అందజేశామన్నారు. నిరాహార దీక్షలు, ధర్నాలు అనేక పోరాటాలు చేశామన్నారు. బీరంగూడ నడిబొడ్డులో ఉన్నటువంటి శంభునికుంట, రెవెన్యూ అధికారుల రికార్డుల ప్రకారం సర్వేనెంబర్ 765లో 22 ఎకరాల 12 గంటల భూమి ఉంది అన్నారు. రాజకీయ నాయకులు రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారుల అండదండలతో పెద్ద ఎత్తున కబ్జాలు జరిగాయని ఆయన తెలిపారు. కుంటలోకి నీరు వచ్చే కాలువలను కుంట నుండి బయటికి వెళ్లే కాలువలను పూర్తిగా కబ్జాలు చేశారని తెలిపారు. వర్షాకాలంలో వరదల తీవ్రతకు అనేక కాలనీలు జలమయం అవుతున్నాయని గుర్తు చేశారు. అంతేకాకుండా కుంటలో చెత్తాచెదారం,విగ్రహపు డెక్క,డ్రైనేజీ నీరు రావడం వల్ల కుంట పూర్తిగా కలుషితమై స్థానికంగా ఇబ్బందికరంగా మారిందన్నారు. మురుగు నీరు వల్ల దుర్వాసన, దోమలతో చుట్టుపక్కల ఉన్న కాలనీవాసులు జ్వరాలతో తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. హైడ్రా అధికారులు జోక్యం చేసుకొని కబ్జాదారుల నుండి కుంటను కాపాడి కాలువలను పునర్నిర్మాణం చేసి ప్రజలందరికీ ఉపయోగపడేలా సుందరీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అయిజ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను ప్రారంభించిన కౌన్సిలర్లు



అయిజ జనం సాక్షి: అయిజ మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా పనులు ప్రారంభించిన అయిజ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు. మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ చొరవతో, పట్టణ అభివృద్ధి పథకం కింద అయిజ మున్సి పాలిటీకి 15 కోట్ల రూపాయల నిధులు సంపత్ కుమార్ నిధులు తీసుకు రావడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా 19వ వార్డు కు 80 లక్షల తో టెండర్ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, 19వ వార్డు కౌన్సిలర్ మాస్టర్ షేక్షావలి ఆచారి, తోటి కౌన్సిలర్లు మహబూబ్ పాషా, మద్దిలేటి, సులోచనమ్మ , మైనర్ బాబు, చిన్న కృష్ణ , పరిధి పురం యుగంధర్, మొదలగు వారు ఈ కార్యక్రమంలో పాల్గొని త్వరలో మిగతా 6 వార్డులలో కూడా రూ.15 కోట్ల రూపాయలను టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకొని పనులు పూర్తి చేయడం జరుగుతు ందని తెలిపారు. పట్టణ అభివృద్ధి తమ లక్ష్యమని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# సీతారాముల కళ్యాణోత్సవ ఏర్పాట్ల పరిశీలన



మక్తల్, మార్చి 25 (జనంసాక్షి) శ్రీరామనవమి పండుగ సందర్భంగా మక్తల్ పట్టణంలోని రామ్ లీలా మైదానంలో మంత్రి వాకిటి శ్రీహరి సూచనల మేరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీతారాముల కళ్యాణోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. బుధవారం మక్తల్ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అల్కూరి రవికుమార్, గోవిందరావు తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు.

గతంలో ఎన్నడూ లేనంతగా, సకలహంగులతో భారీ స్థాయిలో ఈనెల 27వ తేదీన రామ్ లీలా మైదానంలో సీతారాముల కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు మంత్రి వాకిటి శ్రీహరి అధికారులకు ఇప్పటికే సూచనలు చేశారని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. ప్రతి ఏటా నిర్వహించే రాములోరి కళ్యాణానికి మక్తల్ పట్టణం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి సైతం పెద్ద ఎత్తున తరలివచ్చి కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత

**- కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు - జైపాల్ యాదవ్**

వెల్దండ మార్చి 25 (జనంసాక్షి) : వెల్దండ మండలంలోని చెర్కూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త దొడ్ల రమేష్ సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకొని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ బుధవారం చెర్కూర్ గ్రామానికి చేరుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి అండగా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారికి పార్టీ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటాను అని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బచ్చులకూర శ్రీనివాసులు, ఉప సర్పంచ్ కొండల్ మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్, వార్డు సభ్యులు లాలయ్య, ఆనంద్ రెడ్డి, మైసయ్య, అలీల్,మొగులాల్ బాలకృష్ణ రాములు తదితరులు పాల్గొన్నారు.

## బుద్దారం యూనియన్ బ్యాంక్ లో అకౌంట్స్ ప్రారంభం



రేవల్లి మార్చి 26 (జనంసాక్షి) : గోపాల్పేట మండలంలోని బుద్ధారం గ్రామంలో ఏప్రిల్ 10 నుండి యూనియన్ బ్యాంక్ ప్రారంభం అవుతుందని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివకుమార్ తెలిపారు. అందులో భాగంగా బుధవారం గ్రామంలో ఉన్న యూనియన్ బ్యాంక్‌లో సమావేశం ఏర్పర్చారు. ఈ సమావేశంలో మొదటి అకౌంట్ బుద్ధారం శ్రీశ్రీశ్రీ గండి ఆంజనేయ స్వామి వారి పేరు మీద అకౌంట్ ఓపెన్ చేసి 5 వేల రూపాయలు డిపాజిట్ చేశారు. ఈ రోజు నుండి యూనియన్ బ్యాంకులో అకౌంట్స్ ఓపెన్ చేయడానికి బ్యాంక్ కు సంభందించిన ఉద్యోగి అందుబాటులో ఉంటారు. ఈ బ్యాంకు జాతీయ బ్యాంకు, జిల్లా లీడ్ బ్యాంకు కావున ఈ బ్యాంక్ లో పెద్ద మొత్తంలో లావాదేవీలు జరుపుకోవడానికి అవకాశం ఉందని, గ్రామస్థులు అకౌంట్స్ ఓపెన్ చేసుకొని గ్రామస్థులు యూనియన్ బ్యాంక్ ను సద్వినియోగం చేసుకోగలరని ఎల్ డి మ్ శివ కుమార్ కోరారు. అకౌంట్ ఓపెన్ చేసిన తదనంతరం మాజీ సర్పంచ్ అచ్యుత రామారావు తన స్వంత అకౌంట్ ఓపెన్ చేసి 2 లక్షలు డిపాజిట్ చేయడం జరిగింది. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## అయిజ హైస్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక.

అయిజ జనంసాక్షి : జోగులాంబగద్వాల్ జిల్లా కేంద్రంలో ఐ డి ఓ సి కార్యాలయంలో జరిగిన ఐక్యరాజ్య సమితి మోడల్ ప్రతిదుల సమావేశంలో జిల్లాలోని మొత్తం 23 మంది పీఎం స్కూల్స్ విద్యార్థులు పాల్గొనగా,అయిజ బాయ్స్ హై స్కూల్ విద్యార్థి రవిచంద్ర రాష్ట్రస్థాయి ఐక్యరాజ్యసమితి మోడల్ ప్రజా ప్రతినిధుల సమావేశం కు ఎంపికయ్యారు. మొత్తం జిల్లాలోని 46 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రవిచంద్ర కలెక్టర్ చేతుల మీదుగా మెమొంటో సర్టిఫికెట్ అందుకున్నాడు.. రవిచంద్ర ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు సోషల్ ఉపాధ్యాయుడు పాల్వాయి లక్ష్మీనారాయణ , నర్సింలు భాస్కర్, లక్ష్మన్న విద్యార్థికి అభినందనలు తెలిపారు.





## పెద్దోడిలో స్వయం పరిపాలన దినోత్సవం

మల్దకల్ మార్చి 25 (జనంసాక్షి) : మండల పరిధిలోని పెద్దోడిప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుతున్నారు. ఐదో తరగతి విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతుల వారీగా చాలా చక్కగా బోధించడం చేశారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. డీఈఓగా మనోజ్, ఎంఈవోగా రాజశేఖర్, హెడ్మాస్టర్‌గా మధుప్రియ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సురేష్, సర్పంచ్ రామకృష్ణ,పాఠశాల హెడ్మాస్టర్ వెంకటయ్య, ఉపాధ్యాయులు చక్రధర్, నాగరాజు,దస్తగిరి,ఏఏపిసి చైర్మన్ పల్లవి,వార్డు సభ్యులు, దాతలు,అంగన్వాడీ టీచర్లు, ఇతర పాఠశాల ఉపాధ్యాయులు సాయన్న,మురళీధర్ రెడ్డి, ఆంజనేయులు, సీతాం నాయుడు, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## మా గ్రామానికి ధాన్యం కొనుగోలు కేంద్రం కావాలి

రాజాపూర్, మార్చి 25(జనంసాక్షి) : మండల పరిధిలో ని కుచ్చర్ కల్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, గ్రామ సర్పంచ్ వెంకటయ్య గౌడ్, వార్డు సభ్యులు కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. అలాగే కుచ్చర్ కల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అదేగ్రామానికి చెందిన వ్యక్తి కావడంతో అభివృద్ధి పనులకు ఆటంకం కలిగే అవకాశం ఉందని, పంచాయతీ కార్యదర్శి ని మార్పు చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చినట్లు సర్పంచ్ వెంకటయ్య గౌడ్, కృష్ణయ్య, శ్రీశైలం, బోయ శ్రీశైలం, రాఘవేందర్, అనిల్ కుమార్ గౌడ్ తెలిపారు.

## ఘనంగా పార్వతీపరమేశ్వరుల కళ్యాణం



రాయికోడు మార్చి 25 (జనం సాక్షి) రాయికోడ్ మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామ శివారులో వెలసిన శ్రీ లలిత కోటి పార్థివ లింగేశ్వర ఆలయ 15వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. తదా నంతరం స్వామివారి కల్యాణోత్సవం, సహస్ర దంపతుల పూజా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి ఆలయ అర్చకులచే అభిషేకం, బిల్వార్చన, రుద్రాభిషేకం, గణపతి హోమం, వేదమంత్రోత్సవం నిర్వహించారు. 1116 మంది దంపతులచే సహస్ర దంపతీ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. దంపతుల పూజకు తెలంగాణతో పాటు ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, హైదరాబాద్ ప్రాంతాల నుంచి అనేకమంది భక్తులు తరలివచ్చారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పాటిల్ తదితరులు పాల్గొన్నారు.



## విజయవంతమైన ప్రత్యేక వైద్య శిబిరం

- వైద్య శిబిరం ప్రారంభించిన సర్పంచ్ బోనాసి రామకృష్ణ
- ఉపసర్పంచ్ గోవింద్ శ్రీనివాసులు, డాక్టర్ ప్రియాంక




నాగర్ కర్నూల్, మార్చి 25 (జనంసాక్షి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం నాడు బిజినపల్లి మండలం లోని పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైనట్లు పాలెం వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక తెలియజేశారు. ఇట్టి క్యాంపుకు కంటి వైద్య నిపుణులు పంటి వైద్య నిపుణులు జనరల్ మెడిసిన్ చిన్నపిల్లల వైద్య నిపుణులు, ఆర్థోపెడిక్ తో పాటు స్త్రీ వైద్య నిపుణులు పాల్గొని 389 మంది రోగులను పరీక్షించడం జరిగిందని తెలియజేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆరు రకాలైన స్పెషలిస్ట్ వైద్యులచే క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి శిబిరల యందు మాతా శిశు కిశోర బాలికలు, వయోవృద్ధుల సంరక్షణ 14 సంవత్సరాల బాలికలకు హెచ్‌పివి (హ్యూమన్ హ్యాపీలోమా వైరస్) ఇంజక్షన్ ఇచ్చుట గురించి, అసంక్రమిత వ్యాధులైన మధుమేహము క్యాన్సర్ అధిక రక్తపోటు గురించి స్క్రీనింగ్ చేయడం అలాగే క్షయ, ఎయిడ్స్ స్టీరింగ్ చేయుట జరిగిందని అంటువ్యాధుల గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది. వడదెబ్బ నివారణ నిర్వహణపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యలక్ష్మి డాక్టర్ సాయిరాం గౌడ్, డాక్టర్ నారాయణ డాక్టర్ ప్రియా, డిపిఎమ్ఓ వెంకటయ్య, పీహెచ్ఎన్ జక్లిన్, హెడ్నర్స్ ఎలిషాదాయి, ఆరోగ్య విస్తరణ అధికారి బాదం రాజేశ్వర్ సూపర్వైజర్ గోవింద్ సుజాత, హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్, ఏఎన్ఎంలు గజవర్ధనమ్మ వెంకటమ్మ, సుగుణ, కృష్ణవేణి, పద్మ, యాదమ్మ, సంధ్య, కళావతి, విజయ, ఎం ఎల్ హెచ్ పి దీప్తి, వివిధ గ్రామాల ఆశ వర్కర్లు ల్యాబ్ టెక్నీషియన్ ఇస్లావత్ వెంకటేష్, ఆరోగ్య మిత్రాలు మౌలాలి, సమీర్ బాబా, శ్రీశైలం, జగన్ తదితరులు పాల్గొని క్యాంపును దిగ్విజయంగా నిర్వహించడం జరిగిందని డాక్టర్ ప్రియాంక తెలియజేశారు.

## అసెంబ్లీని ముట్టడించి తీరుతాం

జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్



వెల్దండ మార్చి 25 ( జనంసాక్షి ) : తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోలేదని ఆరోపిస్తూ ఈనెల 30న అసెంబ్లీని ముట్టడించి తీరుతామని నాగర్ కర్నూలు జిల్లా తెలంగాణ ఉద్యమకారుల చైర్మన్ జంగిలి నిరంజన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని,అధికారంలోకి రావడానికి ముందు ఉద్యమకారులకు తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కార్డులతో పాటు హెల్త్ కార్డులు,250 చదరపు గజాల ఇంటి స్థలం,25 వేల గౌరవ పెన్షన్ అందజేస్తామని అధికారం చేపట్టాక వారిని విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు కార్యక్రమాలు చేపడతామన్నారు. ఉద్యమకారులు మండల అధ్యక్షుడు గజిని శ్రీనివాస్, టౌన్ ఉపాధ్యక్షులు జంగిలి రవి, జంగిలి ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి కర్నెకంటి వెంకటయ్య లతో పాటు తదితరులున్నారు.

## అయిజ మున్సిపాలిటీ బడ్జెట్ రూ. 1063.14 లక్షల ఆమోదం




అయిజ జనంసాక్షి : అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ అధ్యక్షతన జోగులాంబ గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ నరసింహారావు సమక్షంలో 2026-27 బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బడ్జెట్ వివరాలు: మొత్తం బడ్జెట్: రూ. 1063.14 లక్షలు. పారిశుధ్యం కోసం: రూ. 14.50 లక్షలు. పచ్చదనం హరితహారం రూ. 91 లక్షలు పార్కులు, వైకుంఠధామాల అభివృద్ధి: రూ. 70 లక్షలు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి రూ. 24.99 లక్షలు అయిజ మున్సిపాలిటీ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ కౌన్సిల్ ఏకగ్రీవ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ సందర్భంగామున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ, అయిజ మున్సిపాలిటీ, పట్టణ సర్వతోముఖాభివృద్ధికి పాలకవర్గం అంకితభావంతో పనిచేస్తోందని, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రాధాన్యతని పేర్కొన్నారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ నరసింహారావు మాట్లాడుతూ బడ్జెట్ నిధులను సక్రమంగా వినియోగించి పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అయిజ మున్సిపాలిటీ కమిషనర్ సైదులు, వైస్ చైర్మన్ మాల నర్సింహులు, వార్డ్ కౌన్సిలర్లు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.



## స్పెషల్ బ్రాంచ్ పనితీరు ప్రశంసనీయం

**జిల్లా ఎస్పీ సునీత రెడ్డి**

**సమాచార సేకరణ నేర నియంత్రణలో కీలక పాత్ర**

**పాస్‌పోర్ట్, ఉద్యోగ వెరిఫికేషన్ సేవల్లో ఉత్తమ ప్రతిభ**

**స్పెషల్ బ్రాంచ్ మరింత సమర్థవంతంగా పనిచేయాలి ఎస్పీ**

వనపర్తి బ్యూరో మార్చ్ 25 జనం సాక్షి స్పెషల్ బ్రాంచ్ విభాగం, జిల్లా పోలీస్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోందని, క్షేత్రస్థాయిలో సిబ్బందికి అవసరమైన సమాచారాన్ని అందిస్తూ నేర నియంత్రణలో ముఖ్యమైన సహకారం అందిస్తోందని, జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, తెలిపారు.బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్ అధికారులు, సిబ్బందితో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి,స్పెషల్ బ్రాంచ్ విభాగం పనితీరును ప్రశంసిస్తూ, మరింత సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. స్పెషల్ బ్రాంచ్ విభాగం జిల్లా భద్రతా వ్యవస్థలో కీలక స్థంభం స్పెషల్ బ్రాంచ్ అందిస్తున్న సమాచారంతో నేరాలను ముందుగానే అడ్డుకోవడం సాధ్యమవుతోంది. ఇదే ఉత్సాహంతో మరింత క్రమశిక్షణతో, పారదర్శకతతో పని చేస్తూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలన్నారు. ప్రతి పని సమయానికి పూర్తి చేయడం ద్వారా పోలీసుశాఖపై ప్రజల నమ్మకం మరింత పెరుగుతుందని,పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ ప్రక్రియ, ఉద్యోగ (జాబ్) వెరిఫికేషన్లు, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ల జారీ, ఇతర విభాగాలకు సమన్వయంతో సహకారం అందించడం అన్ని అంశాల్లో స్పెషల్ బ్రాంచ్ పనితీరు ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్,ఎస్సై రామేశ్వర్ రెడ్డి, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించండి

### ఎస్‌టియు అసోసియేట్ అధ్యక్షులు హనుమంత రెడ్డి



అచ్చంపేట రూరల్, జనంసాక్షి (మార్చి 25): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలని ఎస్టియు అసోసియేట్ అధ్యక్షుడు హనుమంత రెడ్డి కోరారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం నడింపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్జునయ్య పదవి విరమణ సందర్భంగా స్టేట్ టీచర్స్ యూనియన్ ఎస్ టి యు అధ్యక్ష కార్యదర్శులు ఎస్ మురళి , కొత్త శ్రీధర్ రావులతో కలిసి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వడ్డే హనుమంత రెడ్డి మాట్లాడారు. ఉపాధ్యాయులకు చెల్లించవలసిన జిపిఎఫ్, ఆరోగ్య బీమా, మెడికల్ బిల్లు లను సంవత్సరాలుగా ఆపడం ప్రభుత్వానికి మంచిది కాదని వెంటనే చెల్లించి వారిని ఆదుకోవాలని , రెండవ పి ఆర్ సి ని ప్రకటించి అమలు చేయాలని, పర్యవేక్షక పోస్టులైన ఎంఈఓ, డిప్యూటీ డీఈవో, డైట్ లెక్చరర్ ఖాళీలను భర్తీ చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండల అధ్యక్ష కార్యదర్శులు నారాయణ గౌడ్, భాస్కర్, వివిధ మండలాల నుంచి చంద్రశేఖర్, విష్ణు, నరేందర్ రెడ్డి, ప్రవీణ్, శ్రీకాంత్, రాజు, కృష్ణయ్య, శ్రీనివాస్, ఈశ్వర్, బ్రహ్మేంద్ర యాదవ్, సృజన, కవిత ,మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పోకల సతీష్, రవి శేఖర్, రమేష్, ప్రభాకర్, ఏం సుదర్శన్ ,విద్యాసాగర్ సత్య నారాయణ, కాశన్న తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచంతో పోటీపడే విద్యను అభ్యసించాలి



- తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి
- నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు
- కాలేజియేట్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ డి.ఎస్.ఆర్. రాజేందర్ సింగ్
- పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ స్థాయి సెమినార్

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 25 (జనంసాక్షి): నాగర్‌కర్నూల్ జిల్లా, బిజినపల్లి మండలం, పాలెంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్)లో వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం, రసాయన శాస్త్రం, డైరీ సైన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో "బయోరిమిడియేషన్" అంశంపై ఒకరోజు జాతీయ స్థాయి సెమినార్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం సెమినార్ కన్వీనర్ డా. నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ దొడ్ల ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, నేటి ప్రపంచంలో విద్యార్థులు గ్లోబల్ స్థాయిలో పోటీపడే విధంగా తమ విద్యను అభ్యసించాల్సిన అవసరం ఉందని అన్నారు. కాలుష్యం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణ అత్యవసరమని, బయోరిమిడియేషన్ వంటి సాంకేతిక



పద్ధతులు భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. దేశ అభివృద్ధి కోసం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని, భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక మానవ వనరులు కలిగిన దేశంగా ఎదుగుతోందని పేర్కొన్నారు. విద్యార్థులు తమకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. భవిష్యత్తులో దేశాన్ని ముందుకు నడిపే ఆశాకిరణాలుగా విద్యార్థులు తయారవ్వాలని ఆకాంక్షించారు.
కాలేజియేట్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ డి.ఎస్.ఆర్. రాజేందర్ సింగ్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు అని పేర్కొన్నారు. ఈ తరహా సెమినార్లు విద్యార్థుల్లో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందిస్తాయని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా శాస్త్రీయ చైతన్యం పెరుగుతోందని హర్షం వ్యక్తం చేశారు. వివిధ శాస్త్ర



విభాగాల సంయుక్తంగా ఈ సెమినార్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం సెమినార్‌లో పాల్గొన్న నిపుణులు బయోరిమిడియేషన్ ప్రక్రియ, పర్యావరణంలో హానికరమైన రసాయనాలు, కాలుష్య పదార్థాలను జీవుల సహాయంతో ఎలా శుద్ధి చేయవచ్చో పి.పి.టి ప్రజెంటేషన్ల ద్వారా వివరించారు. ఈ సెమినార్ లో భాగంగా పేపర్ ప్రజెంటేషన్ పోస్టర్ ప్రజెంటేషన్ చేయడం జరిగింది.

సెమినార్ ప్రారంభ ఉపన్యాసంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రాములు మాట్లాడుతూ... ఇలాంటి జాతీయ స్థాయి కార్యక్రమాలకు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి అందిస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సెమినార్ సావెనీర్ కోసం దేశవ్యాప్తంగా ఉన్న వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాల అధ్యాపకుల నుండి మొత్తం 105 మరియు కళాశాల విద్యార్థుల నుండి 34 సారాంశాలు అందినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె గీతాంజలి, పాలెం డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. కె. సుష్మ, లైబ్రేరియన్ డా. వి. శ్రీనివాసులు, సాంకేతిక సహాయకులు ఎ. మనోజ్ కుమార్, అధ్యాపకులు డా. రాధాకుమారి, డా. స్వప్న, డా. నాగలింగం, వెంకటేష్, రమేష్, ప్రవళిత, యాదగిరి, ప్రకాష్, రాములు, నరసింహ తదితరులు మరియు విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్కాపూర్‌ను భూ సమస్యల లేని గ్రామంగా దిద్దుతాం

## ఆర్డీవో జయచంద్ర రెడ్డి భూ ఆధార్ ద్వారానే రిజిస్ట్రేషన్‌లు

తూప్రాన్ మార్చి 25 (జనం సాక్షి): మల్కాపూర్ గ్రామాన్ని భూ సమస్యల లేని గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రతి రైతు భూమిని అక్షాంశాలు రేఖాంశాలు ఆధారంగా డిజిటలైజేషన్ చేసి రైతుకు భూమికి సంబంధించిన మ్యాప్‌తో సహా డిజిటల్ సర్వే చేసి ఇస్తామని తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి తెలిపారు. మల్కాపూర్‌లో భూభారతి భూముల రీ సర్వే కార్యక్రమంలో గ్రామ సభలో మాట్లాడారు. సమగ్ర డిజిటల్ సర్వే తో చిన్న చిన్న సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. సమస్యలను సర్వేకు వచ్చిన అధికారులకు ఆధారాలతో ఇవ్వాలని సూచించారు. భూమిని కొలిచిన తర్వాత రైతుకు భూమి హద్దులను నిర్ణయిస్తూ భూ ఆధార్ నంబర్ ఇస్తామని ఆ నెంబర్ ద్వారా తమ భూమి ఎక్కడుందో చూసుకోవచ్చు అని చెప్పారు. గతంలో గొలుసుతో సర్వే చేసే వారని ప్రస్తుతం సాటిలైట్ సర్వే చేస్తున్నామని వంద సంవత్సరాల వరకుభద్రంగా ఉంటుందని అన్నారు. రాబోయే రోజులలో రైతు భూమికి భూ ఆధార్ నంబర్ ఉంటేనే రిజిస్ట్రేషన్ జరుగుతుందని ఆధార్ నంబర్ ద్వారా మ్యాప్ తో రిజిస్ట్రేషన్ జరుగుతాయని అన్నారు. జిల్లా సర్వే యర్ కిషన్ మాట్లాడుతూ 18 69 నుండి 1900 వరకు మొదటి సారీ సర్వే జరిగింద నీ ఆ తర్వాత 1922 నుండి 95 వరకు రెండవ సర్వే జరిగిందని ఆ తర్వాత మళ్లీ సర్వే జరగలేదని ఆ సర్వేల వల్ల కొన్ని హద్దులు పోయాయని రికార్డ్స్ భద్రంగా లేవని చెప్పారు. డిజిటలైజేషన్ సర్వే లరికార్డు భద్రంగా ఉంటుందని చెప్పారు. వంద సంవత్సరాల క్రితం సర్వే ఆధారంగానే ప్రస్తుతం అధికారులు సర్వేలు చేస్తున్నారని కొన్ని రికార్డులు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఏర్పడుతుందని అందుకే రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ సర్వే ప్రయోగాత్మకంగా చేపట్టిందని అన్నారు. గ్రామానికి చెందిన భూమిని ప్రభుత్వ ప్రైవేటు ఇతర అన్ని రకాల భూములను డిజిటలైజ్ చేస్తామని చేస్తామని పంచాయతీ సంబంధించిన భూములను పంచాయతీకి డిజిటలైజ్ చేసి ఇస్తామని చెప్పారు. గ్రామాన్ని సమస్య లేని గ్రామంగా కృషి చేస్తామని అన్నారు.



మల్కాపూర్ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ కొందరి రైతుల భూములను రికార్డులో ఉన్న భూములు పొజిషన్లు తక్కువగా ఉందని సమస్యల పరిష్కారానికి అవకాశం కల్పించాలని కోరారు ఈ సందర్భంగా జిల్లా సర్వేయర్ మాట్లాడుతూ మొత్తం సర్వే అయిన తర్వాత 13 నోటీసు ఇస్తామని అప్పటివరకు భూములు యధా ప్రకారం రిజిస్ట్రేషన్లు లావాదేవీలు జరుపుకోవచ్చని ఆ తర్వాత మూడు నెలలు డిజిటల్ రికార్డు పూర్తికాగానే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని చెప్పారు . ఏలాంటి ఫిర్యాదులు ఉన్న ఈ సమస్య ఉన్న సర్వే సమయంలో పరిష్కారం కానిచో కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ ఐ ప్రేమ్ ఉప సర్పంచ్ పల్లెపాటి స్వామి గ్రామస్తులు పాల్గొన్నారు.




# రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండాలి

## - మక్తల్ సీఐ రామ్ లాల్

మక్తల్, మార్చి 25 (జనంసాక్షి) : మక్తల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో థర్డ్ ఫేజ్ కార్యక్రమం భాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మక్తల్ సీఐ శ్రీ రామ్ లాల్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ రామ్ లాల్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వేసుకోవాలి, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని, కాబట్టి నియంత్రిత వేగంతో వాహనాలు నడపాలని తెలిపారు. విద్యార్థులు రోడ్డు మీద నడుస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ రోడ్డు దాటకూడదని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు గుర్తులు గురించి అవగాహన కలిగి ఉండటం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని వివరించారు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడమే కార్యక్రమం లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎస్సై రేవతి, డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు కూడా చురుకుగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ బాధ్యతాయుత పౌరులుగా మారాలని అధికారులు పిలుపునిచ్చారు.

# ఏదుల రిజర్వాయర్ మునక బాధితుల పక్షాన పోరాటం : సీపీఐ



వనపర్తి బ్యూరో మార్చ్ 25 జనం సాక్షి : రేపల్లి మండలం ఏదుల రిజర్వాయర్లో భూములు ఇండ్లు ప్లాట్లు కోల్పోయిన వారి పక్షాన పోరాడుతామని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రమేష్ అన్నారు. కొంకలపల్లి బాధితులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభికి వినతిపత్రం అంద జేసిన అనంతరం మాట్లాడారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఏదుల రిజర్వా యర్లో కొంకలపల్లి, బండరాయిపాకుల గ్రామాల ప్రజలు భూములు ఇండ్లు ప్లాట్లు కోల్పోయారన్నారు. కొంకలపల్లి లో 47 మంది ప్లాట్లను కోల్పోయారని నష్టపరిహారంగా రూ. రెండు కోట్ల 64 లక్షలు ప్రభుత్వం పరిహారంగా చెల్లించాల్సి ఉన్న ఇంతవరకు చెల్లిం చలేదన్నారు. పరిహారం కోసం ఆఫీసులో చుట్టూ తిరుగుతూ వేదనను అనుభవిస్తున్నారు. వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. 18 ఏళ్లు నుండి వివాహం కాని వారికి రూట. ఐదు లక్షలు, 250 గజాల ఇండ్ల స్థలం, 18 ఏళ్లు నుండి పెళ్లయిన వారికి రూ. 12 లక్షల 50 వేలు, 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాల్సి ఉన్న చాలామందికి ఇవ్వలేదన్నారు. వెంటనే అందరికీ నష్టపరిహారం చెల్లించాలని, పునర్వాస కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. సిపిఐ నేతలు వంశీ, నిర్వాసితులు తిరుపతయ్య, బాలరాజు, దేవేంద్రం, తులసి, కురుమూర్తి, మంతయ్య, బాలమణి, శివలీల, కొంకల లక్ష్మయ్య, మిరిగిల్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.





## దశాబ్దం అనంతరం మాసాయిపేటలో తైబజార్ వేలం

మాసాయిపేట : మండల కేంద్రంలో తై బజార్ వేలాన్ని బుధవారం నిర్వహించారు.స్థానికపంచాయతీ ఆవరణంలో ఎంపీడీవో విశ్వేశ్వర్, గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డిల సమక్షంలో 2026 2027 మార్చి సంవత్సరానికి గాను వేలంపాట నిర్వహించగా 13 మంది పోటీదారులు ఒక్కొక్కరు10 వేల చొప్పున అడ్వాన్స్ చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు. రెండు లక్షల 83 వేలకు గ్రామానికి చెందిన చిట్టి మిల్ల సిద్ది రాములు తైబజార్ దక్కించుకున్నారు. ఈసందర్భంగా సర్పంచ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గ్రామంలో తేబజార్ నిర్వహించలేదని జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం ఈ తైబజార్ వేలంపాటను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇదితమ సొంత నిర్ణయం కాదని ప్రజలు గ్రామ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలోఉప సర్పంచ్ వెంకటేష్ పంచాయతీ కార్యదర్శి రాణి నాయకులు శ్రీకాంత్ రెడ్డి సర్పంలు నావేలం పాటదారుదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చేపలవేటకు వెళ్లి వ్యక్తి మృతి



వెల్దుర్తి మార్చ్ 25 జనం సాక్షి

చేపల వేటకు వెళ్లి ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన ఘటన వెల్దుర్తి మండలంలోని అందుగులపల్లిలో బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అందుగులపల్లి గ్రామానికి చెందిన గోపాల్(40) పెద్ద చెరువులో మంగళవారం చేపల వేటకు వెళ్లారు. ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గల్లంతయ్యారు. విషయం తెలుసుకున్న అధికారులు గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని వెలికి తీశారు.

## రెడ్డిపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం

నర్సాపూర్, జనం సాక్షి (మార్చి 25)

నర్సాపూర్ పట్టణ పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో బుధవారం పశుసంవర్ధక శాఖ నోవార్టిస్ నేషనల్ అగ్రో ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ఉచిత గర్భకోశ వ్యాదుల నివారణ చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 24 పశువులకు గర్భకోశ వ్యాదుల చికిత్సలు,2 పశు వులకు కృత్రిమ గర్భధరణ ,34 పశువులకు సాధారణ చికిత్సలు 44 దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మ అశోక్ గౌడ్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. వెంకటయ్య అసిస్టెంట్ డైరెక్టర్ డా.జనార్ధన్ రెడ్డి వైద్య బృందం సిబ్బంది పాల్గొన్నారు.




## జిల్లాలోనే ఆదర్శ గ్రామముగా తీర్చిదిద్దుతా

**గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని)**





కొల్చారం, మార్చి 25, (జనం సాక్షి): గ్రామ అభివృద్ధే ప్రధానలక్ష్యం అని అప్పాజీపల్లి సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ) అన్నారు. కొల్చారం మండలం అప్పాజీపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు అయినా 6 లక్షల రూపాయల సీసీ రోడ్డు పనులను సర్పంచ్ నాయిని వెంకగౌడ్ (గజినీ) కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మంజూరు కి సహకరించిన నర్సాపూర్ నియోజకవర్గం పెద్దలందరికి ధన్యవాదములు చెప్పడం జరిగింది .ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట్ గౌడ్(గజిని) మాట్లాడుతూ ఈ సీసీ రోడ్లు గ్రామంలోని ప్రతి రోడ్ సీసీ రోడ్ గా మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ గా జిల్లాలోనే ఆదర్శ గ్రామముగా తీర్చిదిదుతనని చెప్పారు. ఉప సర్పంచ్ చలం సర్పంలు, వార్డు సభ్యులు సదాల సర్పంలు, మానేపల్లి సావిత్రి, కాదూరి సుశీల, రామాశీజం పంచాయతీ సెక్రెటరీ ఫణీంద్ర, కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, దాది కృష్ణ , బాగాయల యాదయ్య,మానేపల్లి అశోక్ రెడ్డి ,సదాల శ్రీకాంత్ , చింతల శివ పాల్గొన్నారు.

## అభివృద్ధికి బాటలు వేసిన స్వతంత్ర సర్పంచ్ అర్చన పాటిల్



రూ:10లక్షలతో అత్నూర్‌లో మురుగు కాలువల నిర్మాణానికి శ్రీకారం

న్యాల్ కల్, మార్చ్ 25, (జనం సాక్షి) : ఇటీవల జరిగిన స్థానిక సంస్థల (సర్పంచ్) ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి.. అధికార, విపక్ష పార్టీల మద్దతుతో బరిలో దిగిన అభ్యర్థిపై ఘన విజయం సాధించిన స్వతంత్ర అభ్యర్థి గ్రామా భివృద్ధిపై దృష్టి సారించారు. బుధవారం మండల ంలోని అత్నూర్ గ్రామ సర్పంచ్ అర్చన పాటిల్ మురుగు కాలువల నిర్మాణ పనులను ప్రారంభిం చారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ. 5లక్షలు, ఎంపీ నిధులు రూ:5లక్షలు (10లక్షలు) లక్షలతో మీటర్ వెడల్పు, మీటర్ లోతుతో పాటు దాదాపు100 మీటర్ల పొడవు మేరకు సీసీ మురుగు కాలువల నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామ ఉప సర్పంచ్ జానాబాయి, గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేన్, తదితర అధికార, విపక్ష పార్టీల శ్రేణులు, వార్డు సభ్యులతో కలిసి పనులను ప్రారంభించారు. గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయడం పట్ల ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులకు స్థానిక సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అధికార, విపక్ష పార్టీ శ్రేణులు, సర్పంచ్ మద్దతు దారులు యాదవరావు పాటిల్, శివాజీ రావు పాటిల్, గౌసోద్దీన్, రాజుపాటిల్, రఫీయుద్దీన్, అశోక్ రావు పాటిల్, సమీర్, నాసర్, మాణిక్, హనుమంతు, గోవింద్, చాంద్ పాషా, నీలయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ విద్య పరిశీలనకు పేట ఉపాధ్యాయుడు



పెద్ద శంకరంపేట మార్చి 25 (జనం సాక్షి) ప్రపంచ స్థాయి ఉత్తమ బోధన పద్ధతులను అధ్యయనం చేపట్టడం కోసం రాష్ట్ర ప్రభుత్వం టీచర్స్ ఎక్స్ పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషన్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం చేపట్టింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలాస్ విడుదల చేసిన విదేశాలకు వెళ్లే ఉపాధ్యాయుల జాబితాలో పెద్ద శంకరంపేట ఉపాధ్యాయుడు కోయిలకొండ బాలాజీ ఎంపికైనారు. ఫిన్లాండ్ దేశంలో అంతర్జాతీయ ఉత్తమ విద్యార్థి ప్రమాణాలు ఉత్తమ బోధన పద్ధతులు పరిశీలించనున్నారు.

## గురుకుల పాఠశాలకు ఎంపిక



తూప్రాన్ మార్చి 25 ( జనం సాక్షి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 5వ తరగతి గురుకులాల ప్రవేశ పరీక్షల్లో తూప్రాన్ మండలంలోని ప్రాథమిక పాఠశాల, రెడ్యానాయక్ తాండకు చెందిన విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనబరచారు. ఈ పరీక్షకు హాజరైన నలుగురు విద్యార్థులు నలుగురూ అర్హత సాధించడం పాఠశాలకు గర్వకారణంగా ఉందని ఎంఈఓ సత్యనారాయణ తెలిపారు. ఎంపికైన విద్యార్థుల్లో ముగ్గురు తూప్రాన్ టోల్‌గేట్ గురుకుల పాఠశాలకు, మరొకరు దాతర్‌పల్లి రెసిడెన్షియల్ పాఠశాలకు ప్రవేశం పొందారు. ఈ విజయం వెనుక రాష్ట్ర విద్యాశాఖ అందించిన “సాధన గురుకుల ఎంట్రన్స్ ఐటమ్ బ్యాంక్” కీలక పాత్ర పోషించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ని తూప్రాన్ మండల విద్యాధికారి డా. పర్వతి సత్యనారాయణ ప్రత్యేకంగా అభినందించారు.

## జంగారాయిలో పట్టపగలే చైన్ స్నాచింగ్



చిన్నశంకరంపేట మార్చి 25 (జనం సాక్షి) చిన్నశంకరంపేట మండలం జంగరాయి గ్రామంలో గుర్తుతెలియని దుండగులు బుధవారం పట్టపగలే ఇంట్లోకి చొరబడి దంపతులు పై దాడి చేసి వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసు లాక్కొని పరారయిన సంఘటన చోటుచేసుకుంది. బైక్‌పై వచ్చిన ఇద్దరు నిందితుల్లో ఒకరు రెడ్ టీ షర్ట్ ధరించి ఉన్నట్లు తెలిసింది సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు రంగంలోకి దిగి నిందితుల కోసం చేగుంట- మెదక్, చిన్న శంకరంపేట-జంగారాయి రోడ్డుపై నిందితుల కోసం గాలింపు చేపట్టారు ఈ సంఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.

# సహకార రుణాలతో స్వయం ఉపాధి

**జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా**



మహబూబ్ నగర్ బ్యూరో మార్చి25 (జనం సాక్షి) జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న రైతులు, చిన్న వ్యాపారులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సులభంగా రుణాలు అందేలా బ్యాంకు అధి కారులు కృషి చేయాలని సూచించారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ మహబూబ్ నగర్ సర్వ సభ్య సమావేశం బుధవారం ప్రధాన కార్యాలయంలో బ్యాంకు పర్సన్ ఇంచార్జ్ బ్యాంక్ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీబీ ఇన్‌చార్జ్ సీఈఓ సి. రవికాంత్ రెడ్డి గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు నిర్వహించిన లావాదేవీలు, రుణాలు, డిపాజిట్లు, లోన్ రికవరీ, డిఫాల్టర్ల వివరాలను సభ్యులకు వివరించారు. అలాగే బ్యాంకు పరిపాలన నివేదికతో పాటు ఆర్థిక ఫలితాలను కూడా సభ్యులకు ఈ సంద ర్భంగా కలెక్టర్,బ్యాంక్ పర్సన్ ఇంచార్జి ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ మార్చి 25 వ తేదీ నాటికి బ్యాంకు యొక్క డిపాజిట్లు దాదాపుగా 489 కోట్లకు చేరుకున్నాయని, నేటి వరకు బ్యాంకు ద్వారా: 753 కోట్ల స్వల్పకాలిక వ్యవసాయ రుణా లు, 1393 కోట్ల దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలు, వ్యవసాయేతర రుణాల ద్వారా వివిధ ప్రయోజ నాలకు గాను రైతులకు , వినియోగదారులకు అందించినట్లు తెలిపారు. అదేవిధంగా రుణ వసూళ్లలోనూ ప్రగతిని కనబరుస్తూ నిరర్థక ఆస్తులను 2.86 శాతానికి తగ్గించినట్లు తెలి పారు. ఆర్‌బిఐ వారి అనుమతితో త్వరలోనే బ్యాంకు వినియోగదారులందరికీ యూపీఐ సేవలు, 14 నూతన బ్రాంచ్ సేవలను అందు బాటులోకి రానున్నాయని తెలిపారు. డీసీసీబీకి ఎన్నికైన పాలక మండలి లేకపోవడంతో నియమించబడ్డ సబ్బులు, అధికారులు ఆర్బీఐ, నాబార్డ్ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఎలాంటి కొత్త నిర్ణయాలు తీసుకోరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యమైన నిర్ణయాల విషయంలో ముందుగా తనను సంప్రదించాలని సూచించారు. సాధారణ బ్యాంకింగ్ కార్యకలాపాలు యథావిధిగా కొనసాగించవచ్చని తెలిపారు. రాజకీయ ఒత్తిళ్లను అధిగమించి ఆర్బీఐ నిబంధనల ప్రకారమే పని చేయాలని అధికారులకు సూచించారు. బ్యాంకు కార్యకలాపాల్లో పారదర్శకత, సమర్థత పెంపు కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని, సభ్యుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. సమర్పించారు. తొలుత 5 గురు సభ్యుల మేనేజ్ మెంట్ కమిటీ సమావేశం లో బ్యాంకు పాలసీలు, బ్యాంకు పనితీరు, ఆర్థిక పరిస్థితులు, ఆర్బీఐ, నాబార్డ్ మార్గదర్శకాలు, ఇతర చట్టబద్ధ నిబంధనలు, సభ్యులకు అందిస్తున్న సేవలు మరియు భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో డి సి సి బి బ్యాంకు సి.ఈ.ఓ రవికాంత్ రెడ్డి, తెలంగాణ కోఆపరేటివ్ ఎపెక్స్ బ్యాంకు డి.జి.యం బి.బాలు, నాబార్డ్ డి.డి.యం షణ్ముఖ చారి, డి.సి.ఓ కృష్ణ, బ్యాంకు అధికారులు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పీఐసీ ఆడిటర్లు, సీనియర్ ఇన్స్పెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు

**– జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో**

**జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**




మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 23 (జనం సాక్షి) : జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించి ఇసుక బుకింగ్, సరఫరా, ఇసుక అక్రమ రవాణా నియ ంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు సమావేశంలో జిల్లా కలెక్టర్ మండలాల వారీగా మన ఇసుక వాహనం ద్వారా ఇసుక బుకింగ్, కూపన్లు ఆన్లైన్ ,ఆఫ్ లైన్‌లో జారీ సరఫరా పై సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ఏప్రిల్ 1 నుండి నూరు శాతం మన ఇసుక వాహనం ద్వారా ఆన్లైన్ ద్వారా మాత్రమే సరఫరా చేయాలని ఆదే శించారు. గతంలో తనిఖీ కమిటీ గుర్తించిన 16 రీచ్‌లలో బాగంగా రెండు మాత్రమే ఇసుక బుకింగ్ కు నడుపబడుతున్నట్లు అధికారులు వివ రించారు. ఇందులో అడ్డాకల్ మండలం కన్మ నూర్, మూసాపేట మండలం పోల్కాంపల్లి లో ఇసుక రీచ్ ల నుండి మన ఇసుక వాహనం ద్వారా ఇసుక బుకింగ్ సరఫరా చేస్తున్నట్లు అధికారులు వివరించారు మిగతా 14 ఇసుక రీచ్ లను ఆన్లైన్ బుకింగ్ ద్వారా నిర్వహిం చేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇకపై అన్ని ఇసుక బుకింగ్‌లు తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారానే జరగాలని ఆమె స్పష్టం చేశారు. వచ్చే సారి నిర్వహించే జిల్లా స్థాయి ఇసుక సమీక్ష సమావేశానికి ప్రతి తహసీల్దార్ తమ మండలాల్లో జరిగిన ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బుకింగ్‌ల వివరాలు, అక్రమ ఇసుక తవ్వకాలపై తీసుకున్న చర్యలు, స్వాధీనం చేసిన వాహనాల వివరాలతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మీడియాలో ఇసుక పై వచ్చిన నెగిటివ్ వార్తలపై పరిశీలించి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని, సంబంధిత తహశీల్దార్లు, పోలీస్ ఇన్స్పెక్షన్ టీంలు, వాటిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్యాత్మక ఇసుక రీచులలో సీసీ టీవీ కెమెరాలను పెట్టాలని, నిఘాను మరింత కట్టుదిట్టం చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు కావలసిన ఇసుకను, తహ శీల్దార్లు వారి మండలాలలో ఎన్ని ఇండ్లు ఉన్నా యి వాటికి ఎంత ఇసుక కావాలి, సరైన సమా చారం తీసుకోవాలని అన్నారు. దానికి అనుగు ణంగా ఇసుక అనుమతులు ఇవ్వాలని అన్నా రు. ఇసుక బుకింగ్,సరఫరా పై ఫిర్యాదుల సెల్ ఏర్పాటు చేయాలని,వచ్చే ఫిర్యాదులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచిం చారు. సమావేశంలో ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .ఎల్.బి హరి ప్రియ, అదనపు ఎస్.పి ఎన్.బి.రత్నం, జడ్.పి సి .ఈ .ఓ ఇంచార్జ్ డి.పి.ఓ వెంకట రెడ్డి, ఆర్.డి.ఓ ఈ. నవీన్, జిల్లా మైన్స్ శాఖ ఏ. డి.గోవింద రాజులు అధికారులు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

# చిన్న మున్సిపాలిటీలపై వివక్షా విధానమా...

–టాక్స్ రాయితీ జీవో వెంటనే జారీ చేయాలి

–కౌన్సిలర్ మహమ్మద్ షాహిద్ డిమాండ్



కల్వకుర్తి రూరల్, మార్చ్ 25, జనంసాక్షి: ప్రతి ఆర్థిక సంవత్సరం మార్చిలో టాక్స్ వసూలు సందర్భంగా గత ప్రభుత్వాలు ప్రజలకు ఉపశ మనం కల్పిస్తూ టాక్స్ ఎరియర్స్‌లో 90శాతం వరకు మాఫీ చేసే ఆనవాయితీ పాటించేవని మాజీ వైస్ చైర్మన్, కౌన్సిలర్ మహమ్మద్ షాహిద్ అన్నారు.నేడు ప్రభుత్వం ఈ పద్ధతిని పూర్తిగా నిలిపివేసి, గత సంవత్సరం ఎరియర్స్ చెల్లిం చడానికి కేవలం ఐదు రోజుల గడువు మాత్రమే ఇచ్చి ప్రజలకు ఇబ్బంది కలిగించిందని ఆయన విమర్శించారు. జిహెచ్ఎంసిలో మూడు నెల లుగా రాయితీలు కల్పిస్తూ పన్ను చెల్లించేశీదుకు వెసులుబాటు కల్పించిందని అన్నారు. జిహెచ్ఎంసి మాదిరిగా చిన్న మున్సిపాలిటీలకు జీవో వర్తింప జేయాలని అన్నారు. ఈ సంవ త్సరం కూడా 90శాతం ఎరియర్స్ మాఫీపై ఎలాంటి జీవో విడుదల కానప్పటికీ, జిహెచ్ ఎంసి పరిధిలో మాత్రం మూడు నెలలుగా రాయి తీలతో వసూళ్లు కొనసాగుతున్నాయనే విషయాన్ని గుర్తు చేశారు. చిన్న మున్సిపాలిటీలకు ఒక విధానం,పెద్ద మున్సిపాలిటీలకు మరో విధానం అమలు చేయడం ప్రభుత్వం చూపుతున్న ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. వ్యాపార సముదాయాలు, దుకాణాలు టాక్స్ చెల్లించకపోతే తాళాలు వేస్తామనే బెదిరింపులకు విచ్చేయడం సమంజసం కాదని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో చాలామంది ఇంటి పన్నుల కంటే వాటిపై పడుతున్న ఇంట్రెస్ట్ అధికంగా ఉండి ప్రజలు తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని ప్రజలకు వ్యాపారులకు టాక్స్ చెల్లించేందుకు మానవతా దృక్పథంతో వారికి తగిన గడువు ఇవ్వాలని షాహిద్ డిమాండ్ చేశారు. జిహె చ్ఎంసి తరహా లోనే చిన్న మున్సిపాలిటీలకు కూడా రాయితీ జీవో వెంటనే జారీ చేయాలని ప్రభుత్వం మున్సిపాల్ అధికారులను కోరారు.

# జాతీయ లోక్ ఆధాలాత్‌ను సద్వినియోగం చేసుకోండి : మక్తల్ సీఐ రామ్ లాల్



మాగనూర్ (జనం సాక్షి): జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి మక్తల్ సిఐ రామ్ లాల్ మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చాలా కాలంగా కోర్టులో పెండిగ్‌లో వున్న కేసుల పరిష్కారం కోసం కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మక్తల్ సీఐ రామ్ లాల్ ఒక ప్రకటనలో ప్రజలకు తెలిపారు. అదేవిధంగా ఈ నెల 28వ తేదిన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అధ్వర్యంలో మక్తల్, నారాయణపేట కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడును. ఈ లోక్ అదాలత్ ద్వారా చట్టరీత్యా రాజీకి అర్హమైన క్రిమినల్ కేసులతో పాటు రాజీపడదగిన సివిల్ కేసులు, భూ వివాదాలు, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్‌ఫండ్ కేసులు, చెక్‌బౌన్స్‌కేసులు, వైవాహిక కేసులు, తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులకు సంబంధించి జాతీయ లోక్ అదాలత్‌నందు ఇరువర్గాల కక్షీదారులు అంగీకారయోగ్యమైన సత్వర పరిష్కారం ఈ లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చని. ఇరువర్గాల కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగించుకోని సమస్యలను పరిష్కరించుకోవాలని. మరిన్ని వివరాలను లోకల్ పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించాల్సిందిగా సిఐ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఏఎన్ఎం నిరంజనమ్మకు సన్మానం



తెలకపల్లి మార్చి 25, (జనం సాక్షి): రాష్ట్ర స్థాయి పరుగు పందెంలో పాల్గొని ప్రతిభ కనబరిన ఆలేరు ఏఎన్ఎం నిరంజనమ్మ ను బుధవారం మండల పరిధిలోని బొప్పెల్లి సర్పంచ్ మహేశ్వరం నవ్య మల్లాచారి.గ్రామ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల తో కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తమ గ్రామానికి చెందిన ఆడబిడ్డ నిరంజనమ్మ ఈనెల 15న హన్మకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన 400 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని ప్రతిభ కనబర్చండం చాలా సంతోషంగా ఉందని ఇలాంటి మరెన్నో పోటీలలో పాల్గొని ప్రతిభ కనబర్చాలని ఆమే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గౌరారం రాజు, వార్డు సభ్యులు శ్రీను .సురేష్.అనిత.సప్న గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈశ్వర్ డాక్టర్ నాగేశ్వరీ.నర్మద సూపర్ వైజర్లు రవిందర్ రెడ్డి.సరళ ఎం ఎల్ హెచ్ పి లు మమత రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నంబావి నూతన ఎస్ఐగా రామన్ గౌడ్ బాధ్యతల స్వీకరణ



చిన్నంబావి మార్చి 25 జనం సాక్షి

చిన్నంబావి మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్ ఐ గా రామన్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం లో ఇప్పటివరకు విధులు నిర్వహించిన రామన్ గౌడ్ ను బదిలీపై చిన్నంబావి మండల పోలీస్ స్టేషన్ కు సబ్ ఇన్స్పెక్టర్ గా నియమితులయ్యారు. ఎస్ ఐ రామన్ గౌడ్ మాట్లాడుతూ మండలంలోని గ్రామాల ప్రజలు పోలీసులకు సహకరించి శాంతి భద్రతలను కాపాడడంలో భాగస్వాములు కావాలని నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని చట్టానికి ఎవరూ చుట్టాలు కాదని చట్టం ముందు అందరూ సమానమే అని మండలంలోని ఉన్న ప్రజలు నాయకులు అందరూ సహకరించాలని అన్నారు. రోడ్డుపై బైకుల మీద తిరిగే వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్లు పెట్టుకుని రోడ్డుపైకి రావాలని 18 సంవత్సరాలు దాటని పిల్లలకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ఆకాల వర్షానికి నేలకొరిగిన విద్యుత్ స్తంభం




రాజాపూర్, మార్చి 25(జనంసాక్షి) : మండల పరిధిలోని రంగారెడ్డిగూడ గ్రామంలో బుధవారం అకాల వర్షం,ఈదురుగాలి, వడగండ్ల బీభత్సానికి అతలా కుతలం అయిన గ్రామం. బుధవారం వారంతపు సంత ఉండటంతో చుట్టు పక్కల గ్రామల ప్రజలు వర్షంతో ఇబ్బంది పడ్డారు. గ్రామంలోని జిటిఎన్ రోడ్డు పై విద్యుత్ స్తంభం ఈదురుగాలికి నేలకొరిగడంతో అప్రమత్తమైన విద్యుత్ సిబ్బంది తాత్కాలికంగా సపోర్ట్ ఏర్పాటు చేశారు.కానీ గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రోడ్లన్నీ వరదనీటితో నిండిపోయాయి.

## మార్చాలలో ఘనంగా సుంకిరెడ్డి జన్మదిన వేడుకలు



కల్వకుర్తిరూరల్, మార్చ్ 25, జనంసాక్షి: కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్చాల గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో భాగంగా గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బందికి నిత్యాసర సరుకులు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి,పండ్ల పంపిణీ చేశారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్నలను పొందుతూన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అభిమానులు జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్టు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.అదేవిధంగా కల్వకుర్తి మండలంలోని రఘుపతి పేట, తాండ్ర, తిమ్మరాసిపల్లి, జిల్లెల్ల, లింగసానిపల్లి, తర్నికల్,కుర్మిద్ద, ఎల్లికట్ట,వెంకటాపూర్ గ్రామాలతో పాటు అన్ని గ్రామాలలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అభిమానులు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

## ఇసుక నిల్వలు స్వాధీనం...

పాపన్నపేట, మార్చి 25 (జనంసాక్షి) : మండల పరిధి లోని గాంధారిపల్లిలో అక్రమంగా నిల్వ చేసిన సుమారు 30 ట్రాక్టర్ల ఇసుకను బుధవారం రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో ఆర్ఐ సత్తు స్వామి, మంజుల క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి 3 ఇసుక కుప్పలను స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



# టెంకాయల టెండర్ దక్కించుకున్న మహబూబ్ నగర్ వ్యక్తులు

కృష్ణ, మార్చి 25 (జనం సాక్షి ): మండలం గుడేబల్లూర్ శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా బుధవారం టెంకాయల టెండర్ నిర్వహించారు. లక్ష 51 వేలకు మహబూబ్ నగర్ వి రాము ఒక్క టెంకాయ నలభై రూపాయలకు అమ్మేలా టెండర్లను దక్కించుకున్నారు, దేవాదాయశాఖ అధికారులు ఆధ్వర్యంలో జాతర సందర్భంగా టెంకాయ టెండర్ను దేవదాయ శాఖ ఈవో శ్యాంసుందర్ ఆచారి టెంకాయలు నిర్వహించడంలో టెండర్ను అరాజు 1,51,000/-రూ వి రాము దక్కించుకున్నారు. ఈవో శ్యాంసుందర ఆచారి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, క్లర్క్ రజనీకాంత్, పూజారి వాసు, గ్రామ పెద్దలు, సర్పంచ్ జి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ చెవిటోళ్ల అమ్రేష్, మాజీ ఎంపిటిసి వాకిటి లక్ష్మీనారాయణ, చెవిటోల్ల సురేష్,



వై తిమ్మప్ప, బుడమోల్ల బాలు, వి నాగేశ, కర్ణప్ప, వాకిటి రామకృష్ణ, జి హన్మిరెడ్డి, అల్కట్టి సురేష్, డి ఎస్ చక్రవర్తి, బీ మహాదేవ్, తరుణ్, సి శివరాజ్, ఎస్ ప్రకాష్, పి నరసింహ స్వామి, రాధాకృష్ణ, వెంకటేశ, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన మెగా వైద్య శిబిరం

– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి నాయక్



తెలకపల్లి మార్చి 25,(జనం సాక్షి):
ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా మండల పరిధిలోని బొప్పెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో బుధవారం నిర్వహించిన మెగా వైద్య శిబిరం విజయవంతం అయినట్లు బొప్పెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ నాగేశ్వరీ తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని బొప్పెల్లి గ్రామ సర్పంచ్ మహేశ్వరం నవ్య మల్లాచారి ప్రారంభించారు.
ఈ వైద్య శిబిరంలో స్త్రీ వైద్య నిపుణులు ఎముకలు, కీళ్ల వైద్యనిపులు దంత వైద్య నిపుణులు చిన్న పిల్లల వైద్య నిపుణులు సాధారణ వైద్య నిపుణులు కంటి వైద్య నిపుణులు పాల్గొని చికిత్సలు నిర్వహించారు . శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి నాయక్ పాల్గొని పరిశీలించారని ఆమె తెలిపారు. బొప్పెల్లి సర్పంచ్ మహేశ్వరం నవ్య మల్లాచారి. బొపల్లి పంచాయతీ కార్యదర్శి ఈశ్వర్ఆ, లేర్ సర్పంచ్ తగిలి ఆనంద్. నాగర్ కర్నూల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్వాల తిరుపతయ్య, ఉపసర్పంచ్ గౌరారం రాజు, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా పెద్దమ్మ తల్లికి బోనాలు



అల్లాదుర్గం మార్చి 25 (జనంసాక్షి) మండల పరిధిలోని రాంపూర్ గ్రామ శివారులో వెలసిన పెద్దమ్మ తల్లి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం బోనాల మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం నుండే ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఉత్సవాల్లో భాగంగా అమ్మ వారికి శాస్త్రోక్తంగా అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. భక్తుల సౌక ర్యార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . భక్తులు అమ్మవారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భారీగా తరలివచ్చిన భక్తజనానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా స్థానిక ఎస్సై శంకర్ వారి సిబ్బందితో పాటు161 జాతీయ రహదారి సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, భక్తుల రద్దీని క్రమబద్ధీకరిస్తూ ఉత్సవం ప్రశాంతంగా ముగిసేలా చర్యలు చేపట్టారు.

# కోర్టు ఆవరణలో పార్కింగ్ నిర్వహించటకు టెండర్లు

మెదక్, మార్చి 25 (జనం సాక్షి):
జిల్లా ప్రధాన న్యాయస్థానం, మెదక్ ఆవరణలో వాహన (2/3/4 వీలర్స్) పార్కింగ్ క్రమపద్ధతిలో నిర్వహించుట కొరకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి ఇట్టి టెండర్లు తేదీ: 06-04-2026 సాయంత్రం 5.00 గంటల వరకు మాత్రమే తీసుకోబడును. ఇట్టి పార్కింగ్ నిర్వహణ (1) సంవత్సరం 01-05-2026 నుంచి 30-04-2027 వరకు సీల్డ్ టెండర్లు తెరచిన తర్వాత, ఇట్టి పార్కింగ్ నిర్వహణ బహిరంగ వేలం ద్వారా కేటాయించబడును. బహిరంగ వేలం నోటీసు టెండరుదారులకు నేరుగా పంపబడును. ఇట్టి టెండరును ఎటువంటి కారణం చూపకుండానే, ఏ సమయములోనైనా రద్దు చేయుటకు జిల్లా జడ్జి, మెదక్ వారికీ సర్వ హక్కులు కలవని జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# బ్రిటిష్ కాలం నాటి మోవ్రా యాక్ట్ రద్దు చేయాలి : ఎమ్మెల్యే

జడ్చర్ల, మార్చి 25 (జనంసాక్షి): 1892లో బ్రిటిష్ పాలకులు తమ స్వలాభం కోసం తీసుకొచ్చిన మోవ్రా యాక్ట్ ను తక్షణమే రద్దు చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ మన దేశపు సంప్రదాయ ఇప్ప పువ్వు మద్యంపై బ్రిటిష్ వారు కుట్రపూరితంగా నిషేధం విధించారని, విదేశీ మద్యం అమ్మకాలను పెంచుకోవడానికి నాటి పాలకులు చేసిన ఈ చట్టం వల్ల వేల ఏళ్ల చరిత్ర కలిగిన ఇప్పపువ్వు విశిష్టత మరుగున పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మెక్సికో దేశం టకీలా ద్వారా, చైనా మహుటాయ్ ద్వారా లక్షల కోట్ల ఆదాయాన్ని ఆర్జిస్తున్నాయని గుర్తు చేస్తూ, మనం కూడా ఇప్ప టకీలా ను ప్రపంచ స్థాయి బ్రాండ్‌గా మార్చాలని కోరారు. ఇప్ప పువ్వులో అద్భుతమైన ఔషధ గుణాలు ఉన్నాయని, దీని ద్వారా గిరిజనులకు, ప్రభుత్వానికి



ఆదాయం సమకూరుతుందని వివరించారు. ఈ పురాతన నిషేధాన్ని తొలగించి ఇప్ప పువ్వు ఉత్పత్తుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

## అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చర్యలు

- ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు

మిడ్జిల్. మార్చ్ 25 (జనం సాక్షి) మండలంలోని ప్రవహిస్తున్న దుందుభి వాగు నుండి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ శివ నాగేశ్వర్ నాయుడు అన్నారు. మంగళవారం రాత్రి. కొత్తూర్ గ్రామం నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండ అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ నం. ౧+ 06 ౧ 4732 మరియు ధాని డ్రైవర్ శశి ०/శీ కృష్ణయ్య ,తీ/శీ కొత్తూర్ అను వ్యక్తి ని కొత్తూర్ గ్రామం వద్ద మిడ్జిల్ పోలీస్ లు పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. అట్టి ట్రాక్టర్ పై కేసు నమోదు చేసి సీజ్ చేశామని ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు.

# శ్రీరామ నవమి రోజున గురుపీఠంలో జెండా ఆవిష్కరణ

**- హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్**

శివ్వంపేట మార్చి 25 జనంసాక్షి : శివ్వంపేట మండలం గూడూరు గ్రామ శివారులోని గురుపీఠంలోని షిరిడి సాయి దేవాలయం గోపురంపై శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా పతాక ఆవిష్కరణ జరుపుకునే కార్యక్రమానికి శ్రీకారం చూడుతున్నామని ప్రముఖ హైకోర్టు న్యాయవాది, శ్రీ గురుఫీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు గ్రామం నుండి ఓంకార సహితమైన పథకాలను ఊరేగింపుగా సాయి భజనలతో తీసుకొని వెళ్లి బాబా దేవాలయం పై ప్రతిష్టించడం జరుగుతుందన్నారు. ఈ పవిత్రమైన పతాక ఆవిష్కరణ కార్యక్రమానికి భక్త మహాశయులందరూ విచ్చేసి శ్రీ గురు పీఠంలో జరుగుతున్న మొట్టమొదటి శ్రీరామనవమి ఉత్సవంలో పాల్గొని తరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 1911లో శ్రీరామనవమి ఉత్సవం మొట్టమొదటిసారిగా షిరిడిలో జరుపుకున్నారని, ఈ ఉత్సవం చేయాలన్న సంకల్పం షిరిడి ప్రజలకు కలిగిందని చెప్పారు. ఈ ఉత్సవం ఇప్పటికీ అక్కడ భక్తిశ్రద్ధలతో నిరంతరాయంగా జరుగుతూనే ఉందన్నారు. ఒకరోజు భీష్మ ఒక వాడాలో దీర్ఘంగా ఆలోచిస్తూ కూర్చుని ఉన్నాడు. కాకా మహాజని పూజా సామాగ్రి తో పాటు ద్వారకామాయికి వెళ్లేందుకు సిద్ధమవుతున్నాడు, సాయిబాబాను దర్శించాలని కోరికతో ఉర్స్ ఉత్సవం చూడాలని ఆశయంతో ఒకరోజు ముందుగానే షిరిడి చేరుకున్నాడు. అదే తగిన సమయం అనుకున్నాడు భీష్మ, కాకా నాకు మంచి ఆలోచన కలుగుతుందని కానీ దాని అమలు పరచడానికి నీ సహాయ సహయం కావాలి. బాబా అంగీకరిస్తే ఇక ఉత్సవం చేయడానికి ఆలస్యం కానీ ఆటంకం కానీ ఏమీ ఉండదు అన్నాడు కాకా మహాజని అలాగే భీష్మ బాబా వద్దకు వెళ్లారు. కాకా ద్వారకామాయిల్లో పూజ ప్రారంభించాడు. ఏమి జరుగుతుంది అన్నాడు కాక సాహెబ్ దీక్షిత్ మౌనంగా ఉన్నాడు. అదే విషయాన్ని బాబా భీష్మన్ ను అడిగాడు. శ్రీరామ నవమి ఉత్సవం జరుపుకోవాలన్న ప్రజల అభిప్రాయాన్ని బాబా కు తెలియజేశారు. దానికి బాబా సంతోషించి సరే అలాగే అని వారి అంగీకారాన్ని తెలియజేశారు. దీంతో ఆనాటి నుండి నేటి వరకు శ్రీరామనవమి ఉత్సవాలు ప్రతి సంవత్సరం షిరిడిలో జరుగుతున్నాయని శివకుమార్ గౌడ్ వివరించారు. అప్పుడు రెండు పతాకాలతో షిరిడీలో ఊరేగిస్తారు ఒక పతాకం నానాసాహెబ్ నిమోన్కర్ ది. రెండవది దాము అన్నది. ఈ ఆచారం సంవత్సరాలుగా కొనసాగుతూ వస్తుంది, భక్తి ప్రపత్తులతో ఈ జెండా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. దాము అన్నకు ఇద్దరు భార్యలు బాబా ఆశీస్సులతో వారికి సంతానం కలిగారు ఆ శుభ సందర్భంలో దాము అన్న ప్రతి సంవత్సరము శ్రీరామనవమి రోజు ఈ పతాకాన్ని ఆవిష్కరించడానికి నిర్ణయించి షిరిడి సాయి గోపురంపై ఈ జెండాను ఆవిష్కరిస్తున్నారు. సద్గురు అన్న శబ్దం పుట్టగానే ముందుగా సాయిబాబానే మన చిత్తమందు నిలుస్తారు. అతను మన ముందు ప్రత్యక్షమై మన మస్తకాలపై తన హస్తముంచి ఆశీర్వదిస్తారు. దునిలో ఊదితో కూడిన అతని వరద హస్తం తలపై పడగానే భక్తి హృదయంతో నిండిపోతుంది. నేత్రాలు ప్రేమతో వశిస్తాయి. అది గురు అస్త స్పర్శ అద్భుతమైనది. అనేక జన్మలలో పరిపక్వమైన మలిన సంస్కారాలు సాయి కరకమలాల స్పర్శతో ప్రక్షాళనమై పోతాయి. సాయి ప్రియ భక్తులు పవిత్రమైపోతరన్నారు.



# స్వయం ఉపాది పథకాలకై దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

అన్లైన్ దరఖాస్తులు చివరి తేదీ 02.04.2026

మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 25 (జనం సాక్షి): స్వయం ఉపాధి పథకం దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ మాట్లాడుతూ.. జిల్లా షెడ్యూల్డు కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లి.. మెదక్ జిల్లాలో 2025-26 వార్షిక ప్రణాళిక అమలు చేయుటకు 236.60 లక్షలలో రూపాయలతో 249 మంది లబ్దిదారులకు ఆర్థిక సహాయము చేయుటకొరకు లక్ష్యముగా నిర్ణయించడం జరిగినదని, అన్నారు. రవాణా రంగం: ఈ.వి. ద్విచక్ర వాహనములు యూనిట్ విలువ 1.00 లక్ష రూపాయలకు గాను (119), యూనిట్లు, ఈ .వి . ఆటో రిక్షాలు (ఎలక్ట్రిక్) వాహనములు యూనిట్ విలువ 3.00 లక్షల రూపాయలకు గాను (59) యూనిట్లు మెదక్ జిల్లాకు లక్ష్యముగా నిర్ణయించడం జరిగినదన్నారు. వ్యవసాయ రంగము పథకము క్రింద సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్ విలువ 3.00 లక్షల రూపాయలు నుండి 7.00 లక్షల రూపాయలు (12) యూనిట్లు లక్ష్యముగా నిర్ణయించడం జరిగినదనీ తెలిపారు. ట్రైనింగ్ ప్రోగ్రామ్: స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ క్రింద (59) యూనిట్లు లక్ష్యముగా నిర్ణయించడం జరిగినది. పైన పేర్కొన్న అన్ని పథకాలకు రూ.1.00 లక్షలోపు యూనిట్ విలువ వాటికీ 90% సబ్సిడి, రూ.1.00 నుండి 2.00 లక్షల లోపు యూనిట్ విలువ వాటికీ 80% సబ్సిడి.. రూ.2.00 లక్షల నుండి 4.00 లక్షల వరకు యూనిట్ విలువ వాటికీ 70% సబ్సిడీ, రూ.4.00 లక్షల పైన ఉన్న యూనిట్ విలువనకు 60% సబ్సిడీ మించకుండా అందజేయబడును. చదువుకొని నిరుద్యోగులుగా ఉన్న అభ్యర్థులు షెడ్యూల్డు కులాల కార్యాచరణ ప్రణాళిక ద్వారా ఆర్థిక సహాయము పొందుటకు ఓఓఙ్ఙ్శ్రీఎఎం.ఎస్త్రస్త్ర.శ్రీజ.ఱఅ వెబ్ సైట్ లో లబ్దిదారులు తమ వివరాలు (ఆధార కార్డు, ఆదాయం, రేషన్ కార్డ్, కులధృవీకరణ పత్రము, ఫోటో, సదరము సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్, పట్టాదారు పాస్ బుక్) నమోదు చేసుకోవాలనీ, వయస్సు జూలై 1 నాటికి 21 నుండి 50 సంవత్సరాల వరకు ఉండాలి. వ్యవసాయ పథకాలకు జూలై 1 నాటికి 21-60 సంవత్సరాలు స్వయం ఉపాధి కార్యక్రమాల కోసం నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమానికి 18 నుండి 45 సంవత్సరాలు, వేతన ఉపాధి కార్యక్రమాలకు 18 నుండి 35 సంవత్సరాలు. గత 5 సంవత్సరములలో ఎస్సీస్త్ర కార్పొరేషన్ నుండి లబ్ది పొందిన కుటుంబాల వారు అనర్హులు. స్వయం ఉపాది పథకాలకు గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.2.00 లక్షల వరకు ఆదా యం ఉన్నవారు అర్హులు అన్నారు. దరఖాస్తులు తేది:24.03.2026 లోపు ఆన్ లైన్లో దరఖాస్తు చేసే, హార్డ్ కాపీలను పూర్తి చేసి సంబంధిత మండల పరిషత్తు అభివృద్ధి అధికారి/ మున్సిపల్ కమీషనర్ కార్యాలయాల్లో సమర్పించాలి. జిల్లా స్థాయి కమిటీ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుందనీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ బుధవారం తెలిపారు.





# యనగండ్ల గ్రామంలో ఘనంగా జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ 5వ వార్షికోత్సవం

కొల్చారం, మార్చి 25, (జనం సాక్షి): కొల్చారం మండలంలోని ఎ నగండ్ల గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ 5 వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ కొల్చారం మండల అధ్యక్షుడు హరీష్ బి జె వై ఎమ్ అనిల్ గ్రామ నాయకులు నారా గౌడ్, సాయిబాబా గౌడ్ శివప్రసాద్, హర్షవర్ధన్ రెడ్డి, సత్యనారాయణ. శంకరయ్య. శంకర్, రవి,మరియు గౌడ సంఘ నాయకులు బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అండగా ఉంటా



శివ్వంపేట మార్చి 25 జనంసాక్షి గ్రామాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడానికి నా యొక్క సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ పేర్కొన్నారు. మండల పరిధిలోని చండి గ్రామంలో సీసీ రోడ్డు పనులను ఆయన స్థానిక సర్పంచ్ గైనిబైటి ప్రవీణ్ గౌడ్ తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ చండి గ్రామానికి కావాల్సిన నిధుల మంజూరు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదగిరి, ఉప సర్పంచ్ సౌజన్య నరేష్, మాజీ సర్పంచ్ వినోద సంజీవ చారీ, అంజిరెడ్డి, వార్డు సభ్యులు వెన్నెల, సందిలా శ్రీనివాస్ గౌడ్, షేక్ అబ్దుల్ లాతీఫ్, కర్రే వీరేష్, ఉదరి ఆంజనేయులు, నర్సింగ్ ఆంజనేయులు నాయకులు పుల్లగూర్ల ఆంజనేయులు, ముత్యంరెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలను సందర్శించిన సర్పంచ్



కొల్చారం, శ్రీ మార్చి 25, (జనం సాక్షి): కొల్చారం మండలంలోని సీతారాం తాండ సర్పంచ్ రమావత్ కమిలి మోహన్ సింగ్ సీతారాం తండా మరియు తుకారాం తండా ఎం పి పి ఎస్ స్కూల్ ను సందర్శించారు. పిల్లలతో మధ్యాహ్న భోజనం రుచులు పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఉప సర్పంచ్ సునీత శివ వార్డు సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సిపిఐ నుంచి రామగళ్ల నరేష్ సస్పెండ్

చేర్యాల మండల సీపీఐ పార్టీ ఏకగ్రీవ నిర్ణయం

చేర్యాల (జనంసాక్షి) మార్చి 25 : సీపీఐ పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్న మండల సహాయ కార్యదర్శి రామగళ్ల నరేష్ ను సస్పెండ్ చేస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ తెలిపారు. బుధవారం చేర్యాల మండల సిపిఐ కార్యాలయంలో మండల కోశాధికారి నంగి కనకయ్య అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. మండల పార్టీ బలోపేతం, ప్రజాసంఘాల నిర్మాణంపై సుదీర్ఘంగా చర్చించడం జరిగిందన్నారు. పార్టీ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, పార్టీ నాయకుల మధ్య విభేదాలు సృష్టిస్తూ పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్న రామగళ్ల నరేష్ క్రమశిక్షణను ఉల్లంఘించి, నిర్ణయాలను అతిక్రమించినందున పార్టీ నుండి సస్పెండ్ చేయాలని సమావేశంలో సభ్యులందరి ఏకగ్రీవ తీర్మానం మేరకు అతన్ని పార్టీ సభ్యత్వం నుండి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ తెలిపారు. సిపిఐ పార్టీకి అతనికి ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. నేడు 26న ఛలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆ జేఏసీకి సీపీఐ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, మండల కోశాధికారి నంగి కనకయ్య, డివిజన్ నాయకులు కుడిక్యాల బాల్ మోహన్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు గూడెపు సుదర్శన్, సీనియర్ నాయకులు బూరుగు సత్తయ్య గౌడ్, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు




పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, గూడెపు సంతోష, మండల కార్యవర్గ వర్గ సభ్యులు పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, జింకల బలమల్లు, గూడెపు పెంటయ్య, దండబోయిన వెంకటేష్, పొన్నబోయిన మహేందర్, బొజ్జ బాలకృష్ణ, బండారి సిద్దయ్య, నంగి సత్తయ్య, గోమారపు నర్సయ్య, పోషబోయిన పరమశేఖర్, నర్సిరెడ్డి, సీతారాములు, రాజు, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



# వాడివేడిగా సింగారం గ్రామసభ

## సమస్యలపై సుదీర్ఘ చర్చ

**నారాయణపేట మార్చి 25(జనంసాక్షి):** నారాయణపేట మండలం, సింగారం గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొత్త పాలకవర్గం, సర్పంచ్ నాగిరెడ్డి అధ్యక్షతనలో రెండవ గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై వాడి వేడిగా చర్చలు జరిపారు. గ్రామంలోని నీటి సరఫరా, విద్యా, వైద్య, పోష్టు, అంగన్ వాడి, తదితర సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలు గ్రామంలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పలు సమస్యలపై అధికారులను నిలదీశారు. ఒకదశలో నువ్వేంత అంటే నువ్వేంత అనే స్థాయికి వెళ్లింది. పెద్దల జోక్యంతో సద్దుమణిగిన వ్యవహారం. పలువురు తమ వార్డులోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, జీపిఓ విజయకుమార్,ఉపసర్పంచ్ లక్ష్మప్ప, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయప్రకాష్, బిపియం మహ్మద్ గౌస్, ఎఎన్‌ఎం తిరుపతమ్మ, ఆశా కార్యకర్తలు, అంగన్ వాడి టీచర్ పద్మ, మహిళ సంఘం అధ్యక్షురాలు సుజాత, మహిళ సంఘాల సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం నైపుణ్య శిక్షణ

## ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలక్రిష్టా రెడ్డి




**నాగర్ కర్నూల్, మార్చి 25 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకుల ఉపాధి కోసం నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయుటకు చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డి అన్నారు. బుధవారం నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని జిల్లా రెడ్ క్రాస్ భవనం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాగర్ కర్నూలు జిల్లాలోని యువతకు వివిధ రకాల వృత్తి కోర్సులలో శిక్షణ ఇవ్వడంతో పాటు ఉపాది కల్పించే విధంగా చర్యలు చెపట్టేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. రెడ్ క్రాస్ సంస్థ నిర్మించిన భవనంలో త్వరలోనే ఈ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అందుకు రెడ్ క్రాస్ సంస్థ కూడా ముందుకు రావడం మంచి పరిణామం అన్నారు. ఇక్కడి యువకులకు ఉపాధి కల్పన కోసం వివిధ రకాల సంస్థలను ఇందులో భాగస్వామ్యం చేయడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. మారిన కాలానికి అనుగుణంగా ప్రభుత్వం నూతన శిక్షణా కోర్సులను రూపొందిస్తుంది అన్నారు. విద్యారంగంలో సాంకేతికతకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి

**మిడ్జిల్, మార్చి 25.( జనం సాక్షి) :** మండలంలోని బోయిన్పల్లి గ్రామంలో జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై మంగళవారం మధ్యాహ్నం సుమారు 01:30 గంటల సమయంలో, కారు బైక్ ఢీకొని గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మరణించినట్లు ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారం.. బోయ శేఖర్ ం/శీ రాములు, తీ/శీ బోయిన్‌పల్లి తన ద్విచక్ర వాహనం పై ఇంటి నుండి పొలానికి వెళ్తున్నారు. ఆయన మిడ్జిల్ నుండి బోయినపల్లి బస్టాప్ వద్దకు చేరుకోగా, వెనుక వైపు నుండి కారు ౧+ 34 ౼ా 1403 అతి వేగంగా మరియు నిర్లక్ష్యంగా వచ్చి శేఖర్ బైక్ ని డీకొన్నధి శేఖర్ కింద పడిపోయి తీవ్రంగా గాయపడ్డారు.శేఖర్. మెరుగని చికిత్స కోసం హైదరాబాద్‌ెబ తరలించారు. చికిత్స పోంధుతు తేది 25.03.2025 ఉదయం 02:50 చనిపోయాడు.ఇట్టి విషయం పై శేఖర్ భార్య శైలజ పిర్యాదు మేరకి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివనాగేశ్వర్ నాయుడు తెలిపారు.

# దళితులపై అక్రమ కేసులు నమోదు చేయడాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నాం

- సివిల్ తగాదాలో తలదూర్చిన ఎస్సైని సస్పెండ్ చేయాలి
- మాదారం రేణుక ఎల్లమ్మ భూమి దళితులదే
- ఎవరైనా కబ్జా చేయాలనీ చూస్తే ఊరుకోము
- బీఎస్పీ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు

**ఉర్కొండ మార్చి 25, ( జనం సాక్షి ) :** దళితులపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్న వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు హెచ్చరించారు. నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం మాదారం గ్రామాన్ని బుధవారం రోజు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్, బిఎస్పీ నాగర్ కర్నూల్ జోనల్ ఇంచార్జ పృథ్వీరాజ్, ఎం ఎస్ పి జిల్లా కన్వీనర్ కరిగళ్ళ దశరథం, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గుడిగానిపల్లి రాజు లు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ సివిల్ వివాదాల్లో పోలీసులు తల దుర్చవద్దని పలు సందర్భాల్లో చెప్పినట్లు గుర్తు చేశారు. కానీ ఊర్కొండ ఎస్సై అధికార పార్టీ కనుసన్నుల్లో పని చేస్తూ అక్రమంగా దళితులపై కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రేణుక ఎల్లమ్మ గుడికి 20 గుంటల భూమినీ దళితులకు ముస్లింలు దానంగా ఇవ్వడం జరిగిందని, మరో 20 గుంటల భూమి ఆర్యవైశు



ల నుండి కొనుగోలు చేయడం జరిగిందనీ తెలిపారు. ఇట్టి విషయాన్ని ఏ మాత్రం విచారణ చేయకుండా కేవలం అధికార పార్టీ నాయకుల మాటలు పట్టించుకుని దళితులపై అక్రమ కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా గర్హించారు. ఎస్సై కేవలం అధికార పార్టీకేనా, సామాన్య ప్రజలకు కూడానా అనీ ప్రశ్నించ్చారు. గ్రామానికి చెందిన ద్యాప నిఖిల్ రెడ్డి దళితుల పట్ల తన వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ద్యాప నిఖిల్ రెడ్డి ఇతర దేవుళ్ళ భూములను కూడా ఇలాగే చేయిస్తారా అనీ నిలదీశారు. మాదిగల ఇలవేల్పు రేణుక ఎల్లమ్మ భూమినీ కబ్జా చేయాలనీ చూస్తే భవిష్యత్తులో జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో యూసుఫ్ అలీ కి , స్థానిక పోలీస్ స్టేషన్లో వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ సి. కళ్యాణ్, బిఎస్పీ జడ్చర్ల అసెంబ్లీ అధ్యక్షులు శ్రీకాంత్ ముదిరాజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు చెన్నయ్య, ఉషన్న, మాదారం గ్రామస్తులు అంకూరి ఎర్రయ్య, హుస్సేన్, పరుశరామ్, బాలరాజు, రాజు, హరీష్, అర్జున్, శ్రీనివాస్, రవికృష్ణ, హనుమంత్, నాగేష్, ప్రసాద్, బాలమణి, రాములమ్మ, వెంకటమ్మ, మణెమ్మ పాల్గొన్నారు.

# డీజిల్ పెట్రోల్ కోసం అవస్థలు

## బంకుల్లో బారులు తీరిన ప్రజలు

**మిడ్జిల్ మార్చి 25: (జనంసాక్షి) :** పెట్రోలు డీజిల్ పై వస్తున్న కొరత వార్తలకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. బుధవారం మండల కేంద్రంలోని పెట్రోల్ బంకులలో పెట్రోలు. డీజిల్. దొరకపోవడంతో ప్రజలు దిక్కుతోచని స్థితిలో పెట్రోల్ బంకులలో బారులు తీరారు. ప్రభుత్వం ఆందోళన



చెందకూడదని ఎన్నిసార్లు విన్నవించినప్పటి కూడా ప్రజల్లో భయంతో వాహనదారులు బారులు తీరారు. రాబోయే కాలంలో ఇంధనం దొరకక చాలా ఇబ్బంది ఏర్పడే అవకాశాలు ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. వాహనదారులు. కొందరు అవసరానికి మించి కొనుగోలు చేసి ముందస్తుగానే పెట్రోల్. డీజిల్. నిలువ చేసుకోవడంతో అవసరమున్న వాహనదారులకు. ఇంధనం దొరకక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకొని ఇంధనాన్ని దిగుమతి చేసే విషయంలో చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రంలోని ఉదయం 6 గంటల నుండి పెట్రోల్ బంకలలో క్యూ కట్టి పెట్రోల్ పోయించుకోవడం జరిగింది అన్ని పెట్రోలు బంకులలో పెట్రోల్ డీజిల్ అయిపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# మెమొంటో సర్టిఫికెట్ అందజేస్తున్న జిల్లా కలెక్టర్



**మల్దకల్ మార్చి 25 (జనంసాక్షి)** జిల్లా విద్యాశాఖ నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ ఆఫీస్ లో జరిగిన నమూనా ఐక్యరాజ్యసమితి సమావేశంలో పియంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ కు చెందిన విద్యార్థిని షర్మిల అద్భుతంగా ప్రసంగించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, జిల్లా విద్యాశాఖ అధికారిని విజయలక్ష్మి చేతుల మీదుగా మొమెంటో సర్టిఫికెట్ అందుకున్నారు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థి షర్మిలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సురేష్,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు.



# అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

## తాసిల్దార్, ఎస్ఐలకు వినతి

**మిడ్జిల్, మార్చి 25 (జనంసాక్షి)**

మండల పరిధిలోని కొత్తూరు గ్రామ శివారులో ప్రవహిస్తున్న దుందుభి వాగు నుండి రాత్రి వేళలో ఇసుక దళారులు అక్రమ రవాణా చేస్తున్నారని గ్రామ సర్పంచ్ రాములు ఆధ్వర్యంలో తాసిల్దార్ స్వప్నకు, ఎస్సై శివనాగేశ్వర్ నాయుడుకు గ్రామస్తులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఇసుక దళారులు రాత్రి వేళల్లో అక్రమ ఇసుక రవాణా చేస్తూ అడ్డు పడిన వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ చంపుతామని బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు కోరారు. గ్రామ సర్పంచ్ రాములుతో పాటు గ్రామస్తులు ప్రతాపరెడ్డి, ఉప సర్పంచ్ అర్జున్, వార్డు మెంబర్ బాలరాజు, శివుడు, బాలస్వామి, అభిలాష్ రెడ్డి, మహేష్, సైదులు, నరసింహా, శివకృష్ణ, శివ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు మిత్ర ఫౌండేషన్ ఫిల్టర్ వాటర్ వితరణ

**ఉర్కొండ మార్చి 25, ( జనం సాక్షి ) ;** మండలంలోని రాచాలపల్లి పాఠశాలకు మిత్ర ఫౌండేషన్ కల్వకుర్తి ఆధ్వర్యంలో 25 వేల



రూపాయల విలువ గల వాటర్ ఫిల్టర్ ను విద్యార్థుల సౌకర్యార్థం దృశ్య బహుకరించడం జరిగింది. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుడుముల చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవులలో పిల్లల యొక్క త్రాగునీరు ఇబ్బందిని చూసి ఈ ఫిల్టర్ సౌకర్యము కల్పించడం జరిగిందని విద్యార్థులు దీనిని చక్కగా ఉపయోగించు కోవాలని కోరారు. గ్రామ సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ మిత్ర ఫౌండేషన్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామస్వామి మాట్లాడుతూ ప్రధానంగా ఆరోగ్య సమస్యలు నీళ్లు తాగకపోవడం వల్లనే జరుగుతుందని మిత్ర ఫౌండేషన్ వాళ్లు కల్పించిన ఈ వాటర్ ఫిల్టర్ ద్వారా ఆ సమస్య పూర్తిగా తొలగిందని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట స్వామి , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జ్యోతి , ఉపసర్పంచ్ వెంకటస్వామి గౌడ్ గ్రామస్తులు వెంకట్ రెడ్డి మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ నేత, ఉపాధ్యాయులు ఆంజనేయులు, జగదీష్ బాబు, జగ్గయ్య, లక్ష్మీనరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# వాగులోకి దూసుకుపోయిన మినీ తుఫాన్

**విద్యార్థి సాయిరాం (15) పరిస్థితి విషమం**
**మరో పది మంది బాలురులకు తప్పిన ప్రమాదం**



**న్యాల్‌కల్, మార్చి 25, (జనం సాక్షి) :** ప్రైవేట్ విద్యాలయానికి బాలురులను తరలించే మినీ తుఫాన్ వాహనం వాగులోకి దూసుకుపోవడంతో ఓ బాలురకు తీవ్ర గాయాలవ్వగా, మరో 10 గురు బాలురు, వాహన చోదకుడికి త్రుటిలో ప్రమాదం తప్పిన సంఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది. ఘటనాస్థలి, బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. న్యాల్ కల్ మండలం, గణేష్ పూర్ గ్రామ శివారులోని శ్రీ స్వామి నారాయణ గురుకుల పాఠశాలకు చెందిన పలువురు బాలురులు అనునిత్యం మాదిరిగా మండలంలోని డప్పూర్, మల్గి గ్రామాలకు చెందిన పలువురు బాలురులు పాఠశాలకు రాకపోకలు సాగించేవారు. బుధవారం ఉదయం మినీ తుఫాన్ వాహన చోదకుడు హుస్సెల్లి గ్రామానికి చెందిన జ్ఞానోభరావ్ పాటిల్ (52) డప్పూర్, మల్గి గ్రామాల మీదుగా.. న్యాల్ కల్ మండలం, మల్గి – బీదర్ గ్రామీణ పట్టణ సమీపంలోని ఆస్టూర్ గ్రామ శివారులోని ఓ వాగులోకి మినీ తుఫాన్ దూసుకు పోయింది. మినీ తుఫాన్ తో పాటు వాహన చోదకుడు, మరో పదుగురికి పైగా బాలురులు వాగులోకి పడిపోయారు. కాలం చెల్లిన వాహనం, అతివేగం, అజాగ్రత్త వల్లే మినీ తుఫాన్ వాగులోకి దూసుకు పోయిందని, పలువురు బాలురులకు తీవ్ర గాయాలయాన్ని, పలువురికి త్రుటిలో ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. డప్పూర్ కు చెందిన 8వ తరగతి విద్యార్థి సాయిరాం (15)కు తీవ్ర గాయాలవ్వడంతో బీదర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కాలం చెల్లిన వాహనాలపై స్థానిక ఆర్టీవో, పోలీస్ అధికారులు దృష్టి సారించాలని బాధితులు కోరారు.

## ఘనంగా తూర్పు భరత్ సాయి రెడ్డి జన్మదిన వేడుకలు

**సంగారెడ్డి టౌన్ మార్చి 25 (జనం సాక్షి) :** టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కుమారుడు తూర్పు భరత్ సాయి రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం సంగారెడ్డి లో ఘనంగా జరిగాయి. టీజీఆర్ యువసేన, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్ ల ఆధ్వర్యం లో ఈ బర్త్ డే వేడుకలు నిర్వహించారు. భరత్ సాయి రెడ్డి కి శాలువాలు కప్పి, బొకెలు అందించి శుభాకాంక్షలు అందజేశారు. బాణాసంచా కాల్చి తమ యువనేత జన్మదినం సందర్భంగా సంబరాలు. నిర్వహించారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులకు భరత్ సాయి రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన సంతోష్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్ , కిరణ్ గౌడ్, వెంకట్ రాజు, మహేష్ లతో పాటు కౌన్సిలర్ లు తోపాజి హరీష్, శ్రీశైలం, ప్రసాద్, రమేష్ , కిరణ్, ఫయాజ్, అశ్విన్, శైలేందర్ రెడ్డి, సతీష్, ప్రశాంత్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా ప్రారంభమైన శ్రీరామనవమి ఉత్సవలు



**టేక్మాల్ మార్చి 25 (జనం సాక్షి) :** టేక్మాల్ మండలం వేల్పుగొండ గ్రామం లోని రామచలం కొండపై వెలసిన దివ్యక్షేత్రం శ్రీ రామాలయ ఆలయం శ్రీ సీతా రాములు వారి 42వ కళ్యాణ మహోత్సవం 25 నుండి 27వ తేదీ వరకు ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్ని రుస్తుంపేట శ్రీఆత్మనంద ఆశ్రమ పీఠాధిపతులు రాజయోగి వెంకట స్వామి దివ్య ఆశీస్సులతో ఇట్టి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. రామచలం కొండపై వెలసిన దేవత మూర్తులు గత కొన్ని దశాబ్దాలుగా భక్తులు అలనా పాలన చూస్తు కోరిన కోర్కెలు తీరుస్తూ భక్తుల పాలిట కొంగుబంగారమై వెలుగొలుతు వెలసిన దివ్యక్షేత్రం శ్రీ సీతారాముల క్షేత్రం 25తేదీన చైత్ర శుద్ధ సప్తమి బుధవారం ఉదయం గణపతి పూజ గోపూజ గురు పూజ స్వస్తి వచనము ఆకండ దీపారాధన అగ్ని ప్రతిష్ఠ హారతి తీర్థ ప్రసాదాలు నిర్వహిస్తారు. 26తేదీన చైత్ర శుద్ధ అష్టమి గురువారం పూజ గోపూజ శ్రీ రామ మూల మంత్రహవనము మన్యు సుక్తా యాగము హారతి నిర్వహిస్తారు. 27తేదిన శుక్రవారం ఉదయం బలిప్రధానం, గురుపూజ, గోపూజ, స్వామివారికి అభిషేకం, శ్రీరామ మూల మంత్ర వాహనము, పూర్ణాహుతి, గ్రామంలోని పురవీధుల గుండా బోనాల ఊరేగింపు, మధ్యాహ్నం సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహిస్తారు. రాత్రి సీతారాముల పల్లకి సేవ ఊరేగింపు ఉంటుంది. ప్రతిరోజు నిత్య అన్నదాన కార్యక్రమం ఉంటుంది. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆలయ కమిటీ సభ్యులు అన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గారెడ్డి

**పుల్కల్, మార్చు 25 (జనంసాక్షి) :** అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గా రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన పుల్కల్ లో కాశ లక్ష్మి సురేందర్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినది ఇల్లు సకాలంలో నిర్మించి ఇంటికి సంబంధించిన బిల్లులు అన్ని రావడంతో ఇల్లు ప్రారంభోత్సవం బుధవారం రోజు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గారెడ్డి తో ప్రారంభించారు అర్హులైన లబ్దిదారులందరికీ ఇల్లు నిర్మించుకున్నట్లయితే సకాలంలో ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందని నిరుపేద కుటుంబాలకు చెందిన వారు మంచి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు ఇందిరమ్మ ఇల్లు ఎంతో అందంగా కట్టడమే కాకుండా పెయింటింగ్ కూడా అందంగా వేయడం వల్ల ఇందిరమ్మ ఇల్లుకు కళ వచ్చిందని అందరూ ఇలాగే కట్టుకోవాలని దుర్గారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోయిని శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్, గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రభు గౌడ్, వార్డు మెంబర్లు చింత నరేందర్, మన్నె రాములు, నారాయణ తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వ్యాలిడేషన్ చట్టాన్ని ఉపసంహరించాలి




**కౌల్చారం, మార్చి 25, (జనం సాక్షి):** కేంద్ర ప్రభుత్వం 2025 మార్చి నెలలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న వ్యాలిడేషన్ చట్టాన్ని ఉపసంహరించాలని తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కౌల్చారం యూనిట్ సభ్యులు తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాలిడేషన్ చట్టం ద్వారా పెన్షన్ దారులకు నష్టం జరుగుతుందని ఆ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ శ్రీనివాస్ చారిని కలిసి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంజీవరావు, రాములు, సుధాకర్, సరస్వతి, వీరయ్య, బాగా రెడ్డి, శ్యామల, విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.

## గురుకుల పరీక్షలో ఉత్తమ ప్రతిభ




**పాపన్నపేట, మార్చి 25 (జనంసాక్షి) :** తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్షలో శ్రీ విద్య పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాల నుండి 15 మంది విద్యార్థులు ఫిబ్రవరి 22 న ప్రవేశ పరీక్షలకు హాజరు కాగా రాష్ట్ర ప్రభుత్వ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష ఫలితాలు మంగళవారం సాయంత్రం ప్రకటించడంతో శ్రీ విద్య పాఠశాల నుండి మొదటి విడత జాబితాలో 14 మంది విద్యార్థులు 5 వ తరగతి ప్రవేశానికి అర్హత సాధించారు. ఈవిజయం కోసం కృషి చేసిన ఉపాధ్యాయ బృందం.. దుర్గా, సునీత, అనురాధ,షీలా,విలాస్,జ్యోతిరాజ్ ప్రధాన్ లను పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ గుప్తా,కరస్పాండెంట్లు నిటలాక్షప్ప,సుమన్ వారిని అభినందించారు.

## గిరిజన నాయకుల ముందస్తు అరెస్టు




**శివ్వంపేట మార్చి 25 జనంసాక్షి :** గిరిజనులు కోరిన చోటా సేవాలాల్ పుణ్యక్షేత్రం అలాగే మహారాజ్ విగ్రహంను హైదరాబాదులోనే ఏర్పాటు చేయాలని లంబాడా సంఘాలు, గిరిజన సంక్షేమ సంఘం, విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న నేపథ్యంలో గిరిజన సంక్షేమ సంఘం నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు సూర్యం చౌహాన్ ను బుధవారం ఉదయం ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ చర్యపై గిరిజన సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తమ ప్రజాస్వామ్యం హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని సూర్యం హెచ్చరించారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



**పాపన్నపేట, మార్చి 25 (జనంసాక్షి) :** కుర్తివాడ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ శ్రీధర్ పేర్కొన్నారు. బుధవారం గ్రామంలో నూతన సీసీ రోడ్డు పనులను ఆయన ఉపసర్పంచ్ అనిల్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. వార్డు సభ్యులు..దుర్గయ్య,రాజేందర్,మాజీ సర్పంచ్ రామాగౌడ్,నాయకులు పట్లోళ్ల నాగరాజు,కొనింటి రాజు,ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



# వాడివేడిగా సింగారం గ్రామసభ

## సమస్యలపై సుదీర్ఘ చర్చ

**నారాయణపేట మార్చి 25(జనంసాక్షి):** నారాయణపేట మండలం, సింగారం గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొత్త పాలకవర్గం, సర్పంచ్ నాగిరెడ్డి అధ్యక్షతనలో రెండవ గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై వాడి వేడిగా చర్చలు జరిపారు. గ్రామంలోని నీటి సరఫరా, విద్యా, వైద్య, పోష్ట, అంగన్ వాడి, తదితర సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలు గ్రామంలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పలు సమస్యలపై అధికారులను నిలదీశారు. ఒకదశలో నువ్వేంత అంటే నువ్వేంత అనే స్థాయికి వెళ్లింది. పెద్దల జోక్యంతో సద్దుమణిగిన వ్యవహారం. పలువురు తమ వార్డులోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, జీపిఓ విజయకుమార్,ఉపసర్పంచ్ లక్ష్మప్ప, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయప్రకాష్, బిపియం మహ్మద్ గౌస్, ఎఎన్ఎం తిరుపతమ్మ, ఆశా కార్యకర్తలు, అంగన్ వాడి టీచర్ పద్మ, మహిళ సంఘం అధ్యక్షురాలు సుజాత, మహిళ సంఘాల సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం నైపుణ్య శిక్షణ

## ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలక్రిష్టా రెడ్డి




**నాగర్ కర్నూల్, మార్చి 25 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకుల ఉపాధి కోసం నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయుటకు చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డి అన్నారు. బుధవారం నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని జిల్లా రెడ్ క్రాస్ భవనం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాగర్ కర్నూలు జిల్లాలోని యువతకు వివిధ రకాల వృత్తి కోర్సులలో శిక్షణ ఇవ్వడంతో పాటు ఉపాది కల్పించే విధంగా చర్యలు చెపట్టేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. రెడ్ క్రాస్ సంస్థ నిర్మించిన భవనంలో త్వరలోనే ఈ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అందుకు రెడ్ క్రాస్ సంస్థ కూడా ముందుకు రావడం మంచి పరిణామం అన్నారు. ఇక్కడి యువకులకు ఉపాధి కల్పన కోసం వివిధ రకాల సంస్థలను ఇందులో భాగస్వామ్యం చేయడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. మారిన కాలానికి అనుగుణంగా ప్రభుత్వం నూతన శిక్షణా కోర్సులను రూపొందిస్తుంది అన్నారు. విద్యారంగంలో సాంకేతికతకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు.

# రంగంపేటలో తైబజార్ వేలం



**కొల్చారం, మార్చి 25, (జనం సాక్షి):** కొల్చారం మండలంలోని రంగంపేటలో టైం బజార్ వేలం జరిగింది. వేలంపాటలో 2 లక్షల 32000 రూపాయలకు రంగంపేట గ్రామానికి చెందిన కొమ్ముల లక్ష్మి నరసింహ గౌడ్ దక్కించుకున్నారు. వేలంపాటలో ఎనిమిది మంది పాల్గొన్నారు. 2026 ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి 2027 మార్చి 31 తేదీ వరకు తై బజార్ వసూలు చేసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు తదితరులుపాల్గొన్నారు.

# దళితులపై అక్రమ కేసులు నమోదు చేయడాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నాం

- సివిల్ తగాదాలో తలదూర్చిన ఎస్సైని సస్పెండ్ చేయాలి
- మాదారం రేణుక ఎల్లమ్మ భూమి దళితులదే
- ఎవరైనా కబ్జా చేయాలనీ చూస్తే ఊరుకోము
- బీఎస్పీ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు

**ఉర్కొండ మార్చి 25, ( జనం సాక్షి ) :** దళితులపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్న వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు హెచ్చరించారు. నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం మాదారం గ్రామాన్ని బుధవారం రోజు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్, బిఎస్పీ నాగర్ కర్నూల్ జోనల్ ఇంచార్జ్ పృథ్వీరాజ్, ఎం ఎస్ పి జిల్లా కన్వీనర్ కరిగళ్ళ దశరథం, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గుడిగానిపల్లి రాజు లు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ సివిల్ వివాదాల్లో పోలీసులు తల దుర్చవద్దని పలు సందర్భాల్లో చెప్పినట్లు గుర్తు చేశారు. కానీ ఊర్కొండ ఎస్సై అధికార పార్టీ కనుసన్నుల్లో పని చేస్తూ అక్రమంగా దళితులపై కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రేణుక ఎల్లమ్మ గుడికి 20 గుంటల భూమినీ దళితులకు ముస్లింలు దానంగా ఇవ్వడం జరిగిందని, మరో 20 గుంటల భూమి ఆర్యవైశు



ల నుండి కొనుగోలు చేయడం జరిగిందనీ తెలిపారు. ఇట్టి విషయాన్ని ఏ మాత్రం విచారణ చేయకుండా కేవలం అధికార పార్టీ నాయకుల మాటలు పట్టించుకుని దళితులపై అక్రమ కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా గర్హించారు. ఎస్సై కేవలం అధికార పార్టీకేనా, సామాన్య ప్రజలకు కూడానా అనీ ప్రశ్నించారు. గ్రామానికి చెందిన ద్యాప నిఖిల్ రెడ్డి దళితుల పట్ల తన వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ద్యాప నిఖిల్ రెడ్డి ఇతర దేవుళ్ళ భూములను కూడా ఇలాగే చేయిస్తారా అనీ నిలదీశారు. మాదిగల ఇలవేల్పు రేణుక ఎల్లమ్మ భూమినీ కబ్జా చేయాలనీ చూస్తే భవిష్యత్తులో జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో యూసుఫ్ అలీ కి , స్థానిక పోలీస్ స్టేషన్లో వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ సి. కళ్యాణ్, బిఎస్పీ జడ్చర్ల అసెంబ్లీ అధ్యక్షులు శ్రీకాంత్ ముదిరాజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు చెన్నయ్య, ఉషన్న, మాదారం గ్రామస్తులు అంకూరి ఎర్రయ్య, హుస్సేన్, పరుశరామ్, బాలరాజు, రాజు, హరీష్, అర్జున్, శ్రీనివాస్, రవికృష్ణ, హనుమంత్, నాగేష్, ప్రసాద్, బాలమణి, రాములమ్మ, వెంకటమ్మ, మణెమ్మ పాల్గొన్నారు.

# డీజిల్ పెట్రోల్ కోసం అవస్థలు

## బంకుల్లో బారులు తీరిన ప్రజలు

**మిడ్జిల్ మార్చి 25: (జనంసాక్షి) :** పెట్రోలు డీజిల్ పై వస్తున్న కొరత వార్తలకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. బుధవారం మండల కేంద్రంలోని పెట్రోల్ బంకులలో పెట్రోలు. డీజిల్. దొరకపోవడంతో ప్రజలు దిక్కుతోచని స్థితిలో పెట్రోల్ బంకులలో బారులు తీరారు. ప్రభుత్వం ఆందోళన



చెందకూడదని ఎన్నిసార్లు విన్నవించినప్పటి కూడా ప్రజల్లో భయంతో వాహనదారులు బారులు తీరారు. రాబోయే కాలంలో ఇంధనం దొరకక చాలా ఇబ్బంది ఏర్పడే అవకాశాలు ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. వాహనదారులు. కొందరు అవసరానికి మించి కొనుగోలు చేసి ముందస్తుగానే పెట్రోల్. డీజిల్. నిలువ చేసుకోవడంతో అవసరమున్న వాహనదారులకు. ఇంధనం దొరకక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకొని ఇంధనాన్ని దిగుమతి చేసే విషయంలో చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రంలోని ఉదయం 6 గంటల నుండి పెట్రోల్ బంకలలో క్యూ కట్టి పెట్రోల్ పోయించుకోవడం జరిగింది అన్ని పెట్రోలు బంకులలో పెట్రోల్ డీజిల్ అయిపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# మెమెంటో సర్టిఫికెట్ అందజేస్తున్న జిల్లా కలెక్టర్



**మల్దకల్ మార్చి 25 (జనంసాక్షి)** జిల్లా విద్యాశాఖ నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ ఆఫీస్ లో జరిగిన నమూనా ఐక్యరాజ్యసమితి సమావేశంలో పియంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ కు చెందిన విద్యార్థిని షర్మిల అద్భుతంగా ప్రసంగించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, జిల్లా విద్యాశాఖ అధికారిని విజయలక్ష్మి చేతుల మీదుగా మొమెంటో సర్టిఫికెట్ అందుకున్నారు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థి షర్మిలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సురేష్,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే గ్రామాల అభివృద్ధి

## ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి



**శివ్వంపేట మార్చి 25 జనంసాక్షి :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కొంతాన్‌పల్లి గ్రామంలో బుధవారం ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలను సర్పంచ్ విజయ వెంకట్ రాం రెడ్డి, గ్రామ పాలకవర్గంతో కలిసి గ్రామంలోని కాలనీలలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ఆవుల రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కూడా చేపడతామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. అదనంగా గ్రామంలో డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచడం, తాగునీటి సౌకర్యాలను విస్తరించడం, వీధి దీపాల ఏర్పాటు చేయడం వంటి పనులు చేపడతామని తెలిపారు. పల్లె ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామంలో శుభ్రత, పచ్చదనం పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ సమస్యలను రాజు రెడ్డి కీ వివరించగా, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పులిమామిడి నవీన్ గుప్తా, మాజీ జడ్పిటిసి ఉమా లక్ష్మీకాంతరావు, గుండ్లపల్లి గ్రామ సర్పంచ్ మమత నర్సింలు యాదవ్, ఉప సర్పంచ్ బొల్లారం కుమార్, వివిధ గ్రామాల ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.